




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 08, మార్చి 2026


# నాట్య కళాక్రాంతి

- పాతికేళ్లుగా కూచిపూడి నృత్యానికే అంకితం
- ప్రయోగాత్మక నృత్యాలకు కేరాఫ్ అడ్రస్ క్రాంతి నారాయణ
- నాట్యం చేస్తుండగా జరిగిన ప్రమాదంతో రెండు ఆపరేషన్లు
- తిరిగి కోలుకుని నాట్య ప్రదర్శనల కొనసాగింపు
- భవిష్యత్తు తరాలకు సాంప్రదాయ కళను అందించడమే ధ్యేయం: క్రాంతి నారాయణ







మహిళా దినోత్సవం ప్రత్యేకం

అంతరించిపోతున్న సాంప్రదాయ నృత్యాలను భవిష్యత్తు తరాలకు అందించాలనే ధృడ సంకల్పంతో పడిలేచిన కెరటంలా నాట్య ప్రదర్శనలిస్తూ, తనలాంటి నృత్య కళాకారులను తయారుచేస్తున్నారు కొత్తగూడెంకు చెందిన కూచిపూడి నృత్య కళాకారిణి క్రాంతి నారాయణ. తాను ఎంచుకున్న రంగంలో సాధారణ సాంప్రదాయ పద్ధతులతోపాటు ప్రయోగాత్మకంగా కొత్త పద్ధతిలో కూచిపూడి నృత్య ప్రదర్శనలిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కేవలం రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశ వ్యాప్తంగా, అంతర్జాతీయంగా కూడా వేల సంఖ్యలో నృత్య ప్రదర్శనలిచ్చి ఔరా అనిపించుకుంటూ పుట్టిన గడ్డ కొత్తగూడెం పేరును మారుమ్రోగేలా చేస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంకు చెందిన కూచిపూడి నృత్య కళాకారిణి క్రాంతి నారాయణపై ప్రత్యేక కథనం...

భద్రాద్రికొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )-

4,5 లో..

## విద్యాశాఖలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పాఠశాలలోని పాత సామాగ్రిని పూర్తి స్థాయిలో తొలగించాలి
- 10వ తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి
- పరీక్షల గ్యాప్ లో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహణ
- హై స్కూల్ హెడ్ మాస్టర్, ఎం.ఈ.ఓ. లతో విద్యా శాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



2 లో..

## వ్యక్తిపై హత్యాయత్నం కేసులో ఐదుగురి అరెస్ట్

– వన్ టౌన్ సిఐ కరుణాకర్



2 లో..

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)–కొత్తగూడెం నెహ్రూ బస్తి రైలు పట్టాల సమీపంలో ఈ నెల 4వ తేదీన నరేష్ కోరిపై హత్యాయత్నం జరిగిందని, ఆ కేసులో నిందితులను శనివారం అరెస్ట్ చేసినట్లు వన్ టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు.

## ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు
- కొణిజర్ల మండలం పల్లిపాడు బస్ స్టేజీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం సూర్య బ్యూరో : పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ బాషా పరిజ్ఞానం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేసి విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.



2 లో..

# విద్యాశాఖలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి



**ఖమ్మం, మార్చి సూర్య (మేజర్ న్యూస్)- :** విద్యాశాఖలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైస్కూల్ హెడ్ మాస్టర్లు, ఎం.ఈ.ఓ. లతో విద్యాశాఖపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత అధికంగా ప్రాథమిక విద్యపై ఫోకస్ పెట్టడం జరిగిందన్నారు. విద్యాశాఖ పని తీరులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల ప్రణాళిక కట్టుదిట్టంగా నిర్వహించడంతో పాటు, రాబోయే 10వ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుధ్య నిర్వహణ ప్రధాన అంశంగా చేపట్టామని, ప్రతి పాఠశాలలో పనికి రాకుండా ఉన్న పాత సామాగ్రి, కంప్యూటర్, రిజిస్టర్ లు డిస్పోజ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేకంగా 70 లక్షల రూపాయలు ప్రభుత్వ పాఠశాలలకు నిధులు అందిస్తున్నామని, ఆ నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తూ పాఠశాలలో అవసరమైన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఫైల్ నిర్వహణ చాలా క్లీన్ గా ఉండాలన్నారు. టాయిలెట్ లలో ఎటువంటి సమస్యలు ఉన్నా స్థానిక సంస్థల అధికారుల సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలకు ఉన్న సామాగ్రి, ఆస్తుల వివరాలు సంక్షిప్తంగా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు జరిగే 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. ప్రతి పరీక్ష మధ్య ఉన్న గ్యాప్ లో ఉపాధ్యాయులు విద్యార్థులకు తోడుగా ఉంటూ ఒత్తిడి తగ్గించాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించడం వల్ల పిల్లల కెరీయర్ కు మంచి ఫౌండేషన్ ఉంటుందని అన్నారు. విద్యార్థులు వీక్ గా ఉన్న సబ్జెక్టుల్లో ముఖ్యమైన పాఠ్యాంశాలు అనేకసార్లు ప్రాక్టీస్ చేసే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, విద్యార్థి ఒత్తిడితో ఉంటే వచ్చింది కూడా రాయలేకపోతారని, ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చూడాలని కలెక్టర్ అన్నారు. పరీక్ష రాసిన తర్వాత దాని గురించి అనవసరపు చర్చలు పెట్టకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల సరిగ్గా నిర్వహించేందుకు స్టాఫ్ అటెండెన్స్ చాలా కీలకమని, 90 శాతం ఉపాధ్యాయుల హాజరు ఉన్న పాఠశాలలు మంచి ప్రోగ్రెస్ కనబరిచాయని అన్నారు. స్టాఫ్ రెగ్యులర్ గా వస్తే విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు ఆటోమేటిక్ గా పెరుగుతాయని అన్నారు. ఉపాధ్యాయులు లీవ్ తీసుకోకుండా పాఠశాల విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఎటువంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. 99 రోజుల కార్యాచరణ ముగిసే నాటికి జిల్లాలో 100 శాతం విద్యార్థులకు ఆధార్, అపార్ నెంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను సంబంధిత హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ ద్వారా ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థుల విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగయ్యాయని, రాబోయే సంవత్సరంలో ఉన్నత తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ పరిధిలో ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఆదర్శవంతంగా నిలిచేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం హాజరు తక్కువగా ఉన్న పాఠశాలల వారిగా కారణాలు తెలుసు కుంటూ భవిష్యత్తులో మెరుగ్గా పని తీరు చూపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ చైతన్య జైనీ,విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు, హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# వ్యక్తిపై హత్యాయత్నం కేసులో ఐదుగురి అరెస్ట్



స్థానిక వన్ టౌన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 4న కొత్తగూడెం పట్టణంలోని నెహ్రూబస్తీ రైలు పట్టాల వద్ద ఉన్న కిరాణా దుకాణం వద్ద స్నేహితుడితో కలిసి మాట్లాడుతున్న నరేష్ పై నాతరి శ్రీనాథ్, లోకేష్, శివ సంజయ్, వసుకుల ఉదయ్, నాతరి రాజేశ్వరరావు అలియాస్ ఐలయ్య లు దాడి చేశారని తెలిపారు. రోకలి బండతో నరేష్ తలపై గట్టిగా కొట్టడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడని, తలకు పలుచోట్ల గాయాలు కావడంతో స్పృహ కోల్పోయి ప్రాణాపాయస్థితికి చేరుకున్నాడన్నారు. వైద్యం నిమిత్తం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి నరేష్ ను తరలించారని, అక్కడ చికిత్స పొందుతున్న నరేష్ పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. నెహ్రూ బస్తీ ఏరియాలో నిర్మల అనే మహిళకు చెందిన రెండు అంతస్తుల భవనాన్ని ఐలయ్య కొన్ని నెలల క్రితం ఆక్రమించాడని, అతని వద్ద నిర్మల రూ 4 లక్షలు అప్పుగా తీసుకుందని, ఆమెకు అనారోగ్యం కారణంగా ఇల్లు ఖాళీ చేసి వెళ్లడంతో అప్పు డబ్బులు ఇవ్వకపోవడంతో గత 18 నెలల నుండి ఆ ఇంట్లో ఐలయ్య కుటుంబంతో ఉంటున్నాడని వివరించారు. అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పినా, ఇల్లు ఖాళీ చేయకుండా ఇబ్బంది పెట్టాడని, ఈ విషయంలో నిర్మలకు నరేష్ సపోర్ట్ చేశాడని కక్ష పెంచుకొని ఉద్దేశపూర్వకంగా నరేష్ పై దాడి చేశారని స్పష్టం చేశారు. ఐదుగురు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగిందని ఆయన వెల్లడించారు.

# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టండి

## – కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టినబేటీ పడావ్, బేటీ బచావో మాటలకే పరిమితం

ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక ఏలూరి భవన్‌లో సిఐటీయు, ఐద్వా,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ జరిగింది. ఈ సభలో సీఐటీయూ, ఐద్వా నేతలు ఈసం వెంకటమ్మ, ఆలేటి సంధ్య,సుల్తానా, కే మరియా, జిఉమాదేవిలు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులు గా చూస్తున్నదనీ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడం లో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని మహిళల పట్ల చిత్తశుద్ధి కొరవడిందని శ్రామిక మహిళల శ్రమ దోపిడీ చేస్తున్న కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయి అని వాపోయారు. మహిళను విలాస వస్తువుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ ల వల్ల శ్రామిక మహిళలకు రక్షణ కరువైందని మహిళలు రాత్రి షిఫ్టుల్లో పనులు చేయవలసిన దుస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. స్కీమ్ వర్కర్లు ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి చేరవేస్తూ అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని పనిచేస్తున్నా వారికి కనీస వేతనాలు, ఇతర సదుపాయాలు కల్పించడం లేదని వారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరూ ఐక్యమై మహిళలు ఏడుకొంటున్న సమస్యలపై సంఘటితంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మునిగంటి లక్ష్మీ,రేణుక, పల్లి సుజాత, సంతోష,మమత, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.




# ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు



శనివారం కొణిజర్ల మండలం పల్లిపాడు బస్ స్టేజి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా బోధనను గమనించారు. నాలుగు, ఐదవ తరగతి గదులలో విద్యార్థులను ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలావున్నాయి, అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని అడిగి విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టి భోదన చేయాలన్నారు. ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లలు చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ ను యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డాటా ఎంట్రీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు) అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. మొదటి దశతో పాటు రెండవ దశ పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొణిజర్ల తహసీల్దారు అరుణ, సిఎంఓ ప్రవీణ్ కుమార్, హెడ్ మాస్టర్ లు, సంబంధిత టీచర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య


# నాట్యకళా క్రాంతి















## చదువుకునే రోజుల్లోనే నాట్యంపై పెరిగిన మక్కువ..

క్రాంతి నారాయణకు చిన్నప్పటి నుంచి నాట్యంపై మక్కువ పెరగడంతో స్థానికంగా ఉన్న సెయింట్ మేరీస్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న రోజులలోనే డ్యాన్స్ టీచర్‌గా ఉన్న జొన్నలగడ్డ లక్ష్మి వద్ద కూచిపూడి నృత్యం నేర్చుకున్నారు. సాంప్రదాయ నృత్యంపై ఇష్టాన్ని పెంచుకుని దూరదర్శన్‌లో వచ్చే కూచిపూడి, భరతనాట్యంలను చూస్తూ, వారిలాగే నాట్యం చేసేందుకు ప్రయత్నించేవారు. దీనిని గమనించిన తల్లిదండ్రులు టి. నారాయణ, పుష్పలు ఆమెకు నాటలో శిక్షణ ఇప్పించారు. లక్ష్మీదేవిపల్లిలోగల కృష్ణవేణి కళాశాలలో ఇంటర్ విద్యనభ్యసించిన క్రాంతి నారాయణ హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ చదువుకున్నారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ పూర్తిచేశారు. అటు చదువు కొనసాగిస్తూనే పద్మశ్రీ డాక్టర్ శోభానాయుడి దగ్గర శిష్యరికం చేసి కూచిపూడి నృత్యంలో పట్టు సాధించారు. ఆ విధంగా నృత్యంలోనూ ఎంఏ పట్టా పొందిన క్రాంతి నారాయణ తన గురువు పద్మశ్రీ డాక్టర్ శోభానాయుడుపై రీసెర్చ్ చేసి సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీ నందు థీసిస్ సమర్పించడం ద్వారా ఎంఫిల్ పట్టా పొందారు.














## నాట్య ప్రయోగాలకు కేరాఫ్ అడ్రస్ క్రాంతి నారాయణ

విద్యార్హతలకు తగిన విధంగా ఓ ప్రైవేటు కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగం చేస్తున్న క్రాంతినారాయణ అటు నృత్య ప్రదర్శనలను సైతం కొనసాగించారు. అయితే ఉద్యోగం చేస్తూ, నాట్యంకు న్యాయం చేయలేకపోతున్నాననే బాధతో ఉద్యోగాన్ని వదిలేస్తూ పూర్తిస్థాయిలో నాట్య ప్రదర్శనలకే పరిమితమయ్యారు. దేశ విదేశాల్లో ప్రదర్శనలిస్తూ సొంతంగా హైదరాబాద్‌లో క్రాంతి కూచిపూడి నాట్యాలయ పేరుతో సంస్థను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు సుమారు 700 మందికి కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇచ్చి డిప్లొమా సర్టిఫికెట్లు అందచేశారు. అంతే కాకుండా సాంప్రదాయ నృత్యంతోపాటు దానిలో అనేక ప్రయోగాలు చేస్తూ ఔరా అనిపిస్తున్నారు. ముఖ్యంగా మోహిని భస్మాసుర నృత్యరూపకంలో సాహిత్యం లేకుండానే కేవలం సంగీతం ప్రధానాంశంగా నృత్యరూపకాన్ని రూపొందించి ఇప్పటివరకు దేశ విదేశాలలో వివిధ వేదికలపై 50 సార్లు ప్రదర్శించడం ఒక రికార్డుగా చెప్పవచ్చు. అంతే కాకుండా ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురూజీ శ్రీశ్రీ రవిశంకర్ రాసిన 'సీత -- ఎ టేల్ ఆఫ్ ఆన్షియంట్ లవ్ స్టోరీ' అనే నవలను కళారత్న 'భిం'చే తెలుగులో 'సీత -- ఒక పురాతన ప్రేమకథ' పేరుతో అనువదించగా ఆ యొక్క నవలలోని రామాయణాన్ని సీత కోణంలో తెలియజేశారు. సీత తన బాల్యం, స్నేహితులు, అత్తమామలు తదితర అంశాల గురించి వివరిస్తూ ఇచ్చిన ప్రదర్శన అందరి మన్ననలు అందుకుంటుంది. దీంతోపాటు అంటరానితనం గురించి చెప్తూనే బుద్ధుని మాటలను తప్పుగా తెలుసుకుని తిరిగి అందులోని ఆయన బోధలను అర్థం చేసుకున్న చండాలిక గుర్తించి నృత్య ప్రదర్శన ద్వారా వివరిస్తున్నారు. మహిషాసురుడిని ఎలా మట్టుబెట్టారనే విషయాన్ని 'నవ భవాని వైభవం' పేరుతో నృత్య ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. భామా విజయం పేరుతో ఈ నాలుగు నృత్యాలను ప్రదర్శిస్తూ నేటి తరాలకు పలు విషయాలను తెలియజేసే ప్రయత్నం చేస్తున్నారు.

## దేశ విదేశాల్లో నృత్య ప్రదర్శనలు, అవార్డులు, పురస్కారాలు....

నాట్యరంగంలో క్రాంతి అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ క్రాంతి నారాయణకు ఎన్నో సంస్థలు అవార్డులు, పురస్కారాలను అందించాయి. వివిధ రంగాల్లో చేసిన సేవలను, ప్రతిభను గుర్తించి ఇచ్చే పద్మమోహన 'ది ప్రైడ్ ఆఫ్ ది ఉమెన్' అవార్డును క్రాంతి నారాయణ అందుకున్నారు. ఢిల్లీ తెలుగు అకాడమీ ద్వారా విశ్వ ప్రతిభా పురస్కారం, కలర్ సర్వీస్ ఆఫ్ ఆర్ట్స్ ద్వారా నాట్య అభినయి కౌముది బిరుదును, నటరాజు సంగీత, నృత్య అకాడమీ ద్వారా నాట్యతరంగ యువ పురస్కారం, కటక్ మహోత్సవ్‌లో నృత్య శిరోమణి అవార్డు, భువనేశ్వర్‌లోని శశిమణి దేవదాసి యువపురస్కార్, శ్రీ సాయిమంజరి కూచిపూడి వారిచే యువ కళారత్న, సత్యభామ అవార్డును సాధించారు. 2004 నుంచి క్రాంతి నారాయణ దేశ విదేశాల్లో నృత్య ప్రదర్శనలిస్తూ వస్తున్నారు. మలేషియా, సింగపూర్, మారిషస్ వంటి దేశాలలో ప్రదర్శనలు ఇచ్చారు. కౌలాలంపూర్, బాగన్‌దత్తోలో వెంకటేశ్వరస్వామి అవతారంలో ఇచ్చిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానంలో తిరుమల బ్రహ్మోత్సవాలలో, కర్ణాటకలోని హంపి ఫెస్టివల్‌లో, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా కూచిపూడిలో కూచిపూడి నృత్యంపై ప్రదర్శన ఇచ్చారు. విజయవాడలో కనకదుర్గ బ్రహ్మోత్సవాలలో, హైదరాబాద్ ఆఫ్రో ఏషియా గేమ్స్‌లో, ఒంగోలులో నిర్వహించిన తానా మహాసభల్లో, ఆంధ్రప్రదేశ్ కల్చరల్, స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 17వ జాతీయ చిల్డ్రన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శనలు ఇచ్చారు. సిలికానాంధ్ర, ఇంటర్నేషనల్ కూచిపూడి డ్యాన్స్ ఫెస్టివల్, భద్రాచలంలో ముక్కోటి ఉత్సవాలు, తంజావూర్ బృహణ్ నాట్యంజరి ఉత్సవాలు, రాజమండ్రిలో గోదావరి పుష్కరాలు, విజయవాడ కృష్ణ పుష్కరాలు వంటి ఎన్నో వేదికలపై నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఎ.వి. కళాశాల వారు క్రాంతి ప్రతిభను గుర్తించి నృత్యశాఖ బాధ్యతలను అప్పగించారు.

## నాట్యం చేస్తుండగా జరిగిన ప్రమాదంతో రెండు ఆపరేషన్లు

2024 మే నెలలో యాదాద్రిలో నృత్య ప్రదర్శన ఇస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో కాలుకి గాయమై రెండు ఆపరేషన్లు జరిగాయి. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో పడిలేచిన కెరటంలా.. పది నెలల్లో తిరిగి కోలుకుని కూచిపూడి నృత్య ప్రదర్శనలను ప్రారంభించారు. హైదరాబాద్‌లోని తన 'క్రాంతి కూచిపూడి నృత్యాలయం' ద్వారా ఇప్పటికే ఎంతో మందికి కూచిపూడి నృత్యంలో మెళకువలు నేర్పించి నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నారు.

## భవిష్యత్తు తరాలకు సాంప్రదాయ కళను అందించడమే ధ్యేయం: క్రాంతి నారాయణ

ప్రస్తుత సమాజంలో నాట్యం అంటే కుప్పిగంతులు అనుకుంటున్నారు. సాంప్రదాయ నృత్యలపై యువతకు ఆసక్తి ఉండటంలేదు. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలో సోషల్‌మీడియాపై యువత సమయాన్ని వృథా చేయడం వల్ల కూచిపూడి వంటి సాంప్రదాయ భారతీయ నృత్యాలు అంతరించిపోతాయేమోనని ఆందోళన కలుగుతోంది. కొంత మంది మాత్రమే ఈ విధమైన కూచిపూడి నృత్యంపై ఆసక్తి కనపరుస్తున్నారు. వారిలోని ప్రతిభను గుర్తించి మరిన్ని మెళకువలను నేర్పించి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుటకు నావంతు కృషి చేస్తున్నాను. భవిష్యత్తు తరాలకు సాంప్రదాయ కళలను అందించడమే ధ్యేయంగా 'క్రాంతి కూచిపూడి నృత్యాలయాన్ని' స్థాపించాను. పద్మశ్రీ డాక్టర్ శోభానాయుడు ద్వారా నేను నేర్చుకున్న కూచిపూడి నృత్యానికి మరికొన్ని మెరుగులు అద్ది, కొత్తగా ప్రయోగాలు చేస్తూ దేశ విదేశాల్లో గుర్తింపు తీసుకువస్తున్నాను. పాఠశాలలు, కళాశాలల్లోనూ ప్రదర్శనలిస్తూ విద్యార్థినులు, బాలికలు, మహిళలు ఉన్నతంగా, విలువలతో ఎలా ఎదగాలి, మహిళా శక్తిగా ఎదగడానికి ఏం చేయాలని అనే అంశాలతో 'భామా విజయం' అనే నృత్య ప్రదర్శనలిస్తున్నాను. హైదరాబాద్‌తోపాటు కొత్తగూడెంలో విద్యార్థులకు కూచిపూడి నృత్యాన్ని నేర్పిస్తున్నాను.

సూర్య
www.suryaa.com
ఆదివారం 08 మార్చ్ 2026

# పాత కారాయి గూడెం మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం

## – కొండ్రుపాడు విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ వితరణ







**పెనుబల్లి -సూర్య (మేజర్ న్యూస్):** పెనుబల్లి మండలంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండలం పాత కరాయగూడెంలో మహిళా దినోత్సవ సందర్భంగా సర్పంచ్ వంకాయలపాటి వెంకటేశ్వ రరావు ఆధ్వర్యంలో గ్రామంలో సేవలు అందిస్తు న్న మహిళా ఉద్యోగులు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అంగన్వాడీలను, పారిశుద్ధ్య కార్మికులను, ఏఎన్ఎం లను ఉపాధ్యాయురా లులను వారిని వారి సేవలను గౌరవిస్తూ శాలువా కప్పి సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాం క్షలు తెలియజేశారు. అలాగే కొండ్రుపాడు గ్రామంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సూచనలతో కొండ్రుపాడు జడ్పీహెచ్ పాఠశా లలో పదవ తరగతి విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్సులు, పెన్నులు వితరణగా అందజేసారు. ఈ మెటీరియల్ ను వివిఎం బంజర్ గ్రామానికి చెందిన మిట్టపల్లి నరేంద్ర, దూదిపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో అందించారు. అదేవిధంగా మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుండ్రుపాడు సర్పంచ్ గరిమెళ్ళ వెంకటేశ్వరరావు హాజర య్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు డి వెంకటేశ్వరరావు, అధ్యాపక సిబ్బంది, పాత కారాయి గూడెం ఉప సర్పంచ్ నరకళ్ళ అనురాధ, వంకాయలపాటి పవన్, కార్యదర్శి సుజాత, వార్డు మెంబర్లు దూదిపాల ప్రసాద్, నాగరాజు, శిరోమణి, నరకుల వెంకటేశ్వర రావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పక్కాగా అమలు చేయండి

## – జిల్లా కలెక్టర్ ఆనదీప్ దురిశెట్టి










**వైరా రూరల్(సూర్య న్యూస్):-** వైరా మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ను పక్కాగా అమలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలో గల 14,20 వార్డులలో కలెక్టర్ పర్యటించి పారిశుధ్య నిర్వహణను ఆయన పరిశీలించారు.వీధుల్లో పారిశు ధ్యంపై స్థానికులను అడిగి తెలుసుకు న్నారు. పలచోట్ల పెరిగిపోయిన పిచ్చి మొక్కలు,పూడిక తీయాల్సిన డ్రైనేజీలు,పాడుబడ్డ అంగన్వాడి బిల్డింగులను ఆయన పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రుల ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోనే కాలు ష్య రహిత మున్సిపాలిటీగా నిలిపేం దుకు సంబంధిత అధికారులు, సిబ్బంది శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ మున్సిపా లిటీగా నిలి పేందుకు ఇప్పటినుంచే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన బాధ్యత ఉందని మున్సిపల్ కమిషనర్ గురులింగం ఉద్దేశి ంచి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు శీలా వెంకట నర్సిరెడ్డి మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది స్థానిక కాంగ్రెస్ నాయకులు.

# వైరామున్సిపాలిటీ సందర్శించిన:-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**వైరా సూర్య ఆర్సి:--** ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి వైరా మున్సిపాలిటీని సందర్శించి "99 డేస్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మున్సిపల్ కమిషనర్ గురు లింగం మరియు మున్సిపల్ అధికారులు కలిసి కలెక్టర్‌కు స్వాగతం పలికారు.వైరా పట్టణంలోఅమలవుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. పట్టణంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ, ప్రజలకు అందిస్తున్న మున్సిపల్ సేవలపై అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేలా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ వైరా పట్టణ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం మరియు పట్టణ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఘనంగా మహిళ దినోత్సవం




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మహిళా ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రోల్ ఆఫ్ ఉమెన్ అనే అంశంపై ఉపన్యాస పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ ఆకాశంలో సగభాగంగా ఉన్న మహిళలు రాజ కీయ, సామాజిక, ఆర్థిక శక్తిగా ఎదగాలని కోరారు. మహిళల ప్రాధా న్యతను తెలియజేసేందుకు తమ పాఠశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందించామని తెలిపారు. మహిళలు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలా పురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శనివారం ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్య ంలో పంచామృతాలతో సర్వాంగాభిషేకం చేసి, ప్రత్యేక పూజలు సహస్రనామార్చన నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. శ్రీ పద్మావతి అమ్మవారికి ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా మొ ర్సుమల్లి గ్రామానికి చెందిన శ్రీధర నాగేశ్వరరావు, రాజేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీధర రామారావు సోదరులు సుమారు ఒక లక్ష రూపా యలు విలువ గల వెండి వక్షస్థల కవచం అలంకారమును స్వయముగా తయారు చేయించి ఆలయ అధికారులకు అప్పగించారు. లఘుసం ప్రోక్షణ,పుణ్యాహవాచనం, అగ్నిశుద్ధి వంటి వైదిక ప్రక్రియలు నిర్వహించి శ్రీ పద్మావతి అమ్మవారికి ప్రత్యేక అలంకారముగా అలంకరిస్తారని ఆలయ ఈఓ కొత్తూరు జగన్ మోహన్ రావు తెలిపారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించినట్లు వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ ఉప్పల విజయ దేవశర్మ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు, వేద పండితులు,ముఖ్య అర్చకులు,అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పేదలకు సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు అన్నారు. పెనుబల్లి మండలం మండల పాడు గ్రామ మొండికుంట గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి వారు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సర్పంచ్ గాయం రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, చీకటి రామారావు, దిశ కమిటీ సభ్యులు పోతురాజు కిషోర్, పెంద్ర ఆదినారాయణ, యడ్లవల్లి సుబ్బారావు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు లింగబోయిన గోపయ్య, గోవిందమ్మ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# త్రివేణిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**





ఖమ్మం పట్టణంలోని స్థానిక విద్యా సంస్థ త్రివేణి టాలెంట్ స్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళా సాధికారత, మరియూ వారి విజయాలను తలచుకునేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ప్రస్తుతమున్న సమాజం లో మహిళలు అబలలు కాదు సబలలు అని తెలియజేశారు, స్త్రీ లేకపోతే మానవ మనుగడే లేదని,ఆడపిల్లలని ఎదగనివ్వాలని,వారు ఉన్నత ఉద్యోగాలు చేయాలని, డిఫెన్స్ లాంటి రక్షణ రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మన దేశానికి ఎంతో సేవలందించిన మదర్ థెరిసా సావిత్రిబాయి పూలే ,ఝాన్సీ లక్ష్మీబాయి.అలాగే అంతర్జాతీయ స్థాయిలో మన ఖ్యాతిని ఇనుమడింపజేసిన క్రీడాకారులైన పీవీ సింధు మేరీ కోమ్ ల యొక్క విజయాలను స్మరించుకున్నారు అదేవిధంగా ఇక్కడున్న బాలికలంతా కూడా వారి వారికి నచ్చిన రంగాలలో అత్యుత్తమంగా రాణించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సెంట్రల్ టీం అర్చన ఠాకూర్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న మహిళా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అలాగే బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీవితంలో ఏదైనా సాధించగలం అనే నమ్మకం విద్యార్థుల్లో ఉండాలి

## -వీడ్కోలు సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు ఎంఎం రాజకుమారి

## -పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయి.,-సర్పంచ్ శ్రీనివాసరావు

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**



విద్యార్థుకు జీవితంలో ఏదైనా సాధించగలమని నమ్మకం ఉంటే తప్పకుండా విజయం సాధించగలరని దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంఎం రాజకుమారి అన్నారు. శనివారం దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్కూల్ టీచర్లు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి మాట్లాడుతూ, విద్యార్థులు నెలరోజులు మొబైల్,సోషల్ మీడియా వాడవద్దని ఇచ్చిన సమయంలో పరీక్షలు పూర్తిగా రాయటం ప్రాక్టీస్ చేసుకోవాలని పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని అన్నారు. అలాగే ఎంపీసీ, బైపిసి గ్రూపులే కాకుండా వృత్తి విద్యా నైపుణ్య కోర్సులు కూడా చదువుకుంటే భవిష్యత్తులో రాణించే అవకాశం ఉంట ుందని సూచించారు.రాబోయే కాలంలో ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలని,పదవ తరగతి ఫలితాల్లో మంచి జీపీఏ సాధించాలని గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

**పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయి : సర్పంచ్ శ్రీనివాసరావు**

విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని దెందుకూరు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు అన్నారు. దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వీడ్కోలు సమావేశానికి హాజరైన సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ,పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు.లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ,ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయుల ఏర్పాటు చేసిన ఫేర్వెల్ డే సెలబ్రేషన్ లో పాఠశాలలో వివిధ తరగతుల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు,ఉపాధ్యాయ బృందము,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్టెమ్స్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

## – అంకితభావంతో తమ వృత్తి ని నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు కృష్ణవేణి

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




ఖమ్మం నగరంలో గల స్థానిక శ్రీనగర్ కాలనీలోని, స్టెమ్స్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణ వేణి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, సంప్రదాయంగా, రాజకీయంగా ఎన్నో అవరోదాలను అధిగమించి వారు పొందిన అద్భుతమైన నైపుణ్యాలను, విజయాలకు సూచికగా ప్రతి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని, మహిళా సాధికారతే దేశాభివృద్ధి అని మహిళలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ సిరి సంపదలు, విజయాలు సిద్ధిస్తాయని తెలియజేశారు. నేటి బాలికలు కూడా ఆదర్శ మహిళల దారిలో నడిచి పోటీ ప్రపంచంలో నిలవాలని విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. అందరికి "మహిళా దినోత్సవ శుభాకాంక్షలు" తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ. స్త్రీలను గౌరవించడం అందరి విధి అని సావిత్రిబాయి పూలె, మదర్ థెరిస్సా, మలాల యూసఫ్ జాయ్, కల్పనా చావ్లా వంటి ఎందరో మహిళలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. స్టెమ్స్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్‌లో బాలికలు ఆత్మ విశ్వాసం, పోటీతత్వం కలిగి ఉండాలంటూ అన్ని రంగాలలో తీర్చిదిద్దాడానికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని బాలికలను తిరుగులేని శక్తులుగా మారుస్తామని తెలియజేస్తూ అన్ని రంగాలలో మహిళా సాధికారత సాధించాలని ఆశిస్తూ మహిళలందరికి జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఉన్నత విద్యను అభ్యసించి నిష్ణాతులైన ఉపాధ్యాయులుగా బోధనేతర సిబ్బందిగా స్టెమ్స్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో తమ సేవలను అందిస్తున్న మహిళలందరిని అభినందిస్తూ అంకితభావంతో తమ వృత్తిని నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# వెంకటేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధి లోని జమలాపురం శ్రీ వెంకటేశ్వర అన్నదానసేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.దాతలు సహకారంతో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అన్నం పరబ్రహ్మ స్వరూపం అని దాతలు సహకరిస్తే ప్రతి రోజూ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తామని అన్న దానం చేయటం వల్ల వెంకటేశ్వర స్వామి ఆశీస్సు లు వారి కుటుంబాలపై వుంటాయని సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు బొబ్బ కృష్ణ ప్రసాద్, లక్కిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు.శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు గ్రామానికి చెందిన గుడిపూడి నరేష్ స్వప్న దంపతులు వారి కుమార్తె మనస్వి, విజయవాడ నగరానికి చెందిన కొత్తపల్లి వివేక్ సాయి ప్రభ వివాహం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు కొడాలి విజయలక్ష్మి దేవి, ఉపాధ్యక్షులు గిరిజా లక్ష్మి,ఈశ్వర్ చంద్ర విద్యసాగర్,సహాయ కార్యదర్శి చింతా కిషోర్, కోశాధికారి వీరమాచనేని వెంకట కృష్ణ,కాకుమాను లీలాకృష్ణ,మాజీ ఈఓ అల్లూరి విష్ణుమూర్తి,చొప్ప వరపు శ్రీనివాసరావు, శ్రీ వేంకటేశ్వర సేవసమితి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ ముందస్తు వేడుకలు

**కల్లూరు మార్చి7(సూర్య న్యూస్)**



కల్లూరు లోని ఉషోదయ మండల సమైక్య కార్యాలయంలో శనివారం ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల్లో రానిస్తేనే గుర్తింపు ఉంటుందని ఏపీఎం అశోక రాణి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో పనిచేస్తున్న వివో ఏలు అందరూ క్షేత్రస్థాయిలో మహిళాభివృద్ధికి కృషి చేయాలని, పలు రంగాలలో పలు విధాలుగా అవగాహన కల్పించాలని ఐకెపి ఎపిఎం వివో ఏ లను కోరారు . లింకేజీ రుణాలు స్త్రీ నిధి రుణాలు ప్రత్యేక రుణాలు లక్ష్యాలను మార్చి నెలలో సాధించాలని కోరారు. కుటుంబాల అభివృద్ధికి వ్యక్తిగత అభివృద్ధికి రుణాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని రాజుల దేవరపాడు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో సూపర్వైజర్ సరిత ఆధ్వర్యంలో శనివారం ఏ ఎల్ ఎం ఎస్ సి సమావేశం నిర్వహించి అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పాశం అనూష పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పోషకాహారం ప్రీ స్కూల్ గురించి తల్లులకు చిన్నారులకు వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న పోషకహారాలను చిన్నారులు,గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. కేంద్రాల్లో అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఏ నాగమణి,జి విజయలక్ష్మి, కమిటీ సభ్యులు,తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

# రగిలిన పోడు వివాదం

## -ట్రెంచ్ పనులు నిలిపిన గిరిజన రైతులు





**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)-**
మండలంలోని బోటుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బంధగిరినగరంలో పోడు భూముల వివాదం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. శనివారం తెల్లవారుజామున అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని పోడు భూముల్లో ట్రెంచ్ ఏర్పాట్లు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆ భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన పోడు రైతులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని ట్రెంచ్ పనులను ఆపే ప్రయత్నం చేశారు. పొద్దు పొడవక ముందే ప్రారంభమైన ఈ కార్యక్రమం క్రమంగా ఉద్రిక్తతకు దారితీసింది. అటవీ శాఖ అధికారులు తమ విధి నిర్వహణలో భాగంగా ట్రెంచ్ పనులు చేపడుతున్నామని చెప్పగా, పోడు రైతులు తమ పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్న భూములని వాదిస్తూ పనులను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అరుణ, బీట్ ఆఫీసర్లు సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను చర్చల ద్వారా పరిష్కరించే ప్రయత్నం చేశారు. అయితే పోడు రైతులు తమ భూములను వదులుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. తమకు వారం రోజుల సమయం ఇవ్వాలని, ఈలోగా స్థానిక ఎమ్మెల్యేను మరియు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యను వివరించుకుంటామని అధికారులను వేడుకున్నారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో అటవీ శాఖ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో స్థానిక సీఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ సురేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పోడు రైతులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. రైతులు అధికారులను కాళ్లు పట్టుకుని తమ భూములు వదిలేయాలని వేడుకోవడం అక్కడ ఉన్న వారిని భావోద్వేగానికి గురిచేసింది. ఇదిలా ఉండగా అటవీ శాఖ అధికారులు పోడు రైతులు తమ భూములపై హక్కులు ఉన్నట్లు రాతపూర్వకంగా ఆధారాలు ఇవ్వాలని కోరారు. అయితే దీనికి పోడు గిరిజనులు అంగీకరించలేదు. దీంతో వివాదం మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ విషయం తెలిసిన



వెంటనే సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు నిమ్మల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మడివి రమేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పోడు రైతుల పక్షాన అటవీ శాఖ అధికారులతో చర్చలు జరిపారు. చర్చల అనంతరం మంగళవారం వరకు గిరిజన రైతులకు సమయం ఇస్తామని అధికారులు తెలిపారు. ఈలోగా తమకు సంబంధించిన సరైన ఆధారాలను లిఖితపూర్వకంగా అందజేయాలని కోరారు. లేదంటే మంగళవారం నుంచి మళ్లీ ట్రెంచ్ పనులు ప్రారంభిస్తామని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ పరిణామాలతో గిరిజన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ భూములను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రముఖ వ్యాపారవేత్త డి ఎన్ సి వెంకన్న మృతి

## -ప్రముఖుల సంతాపం



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-**
అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ..అందరి అభిమానాలను సంపాదించుకున్న ప్రముఖ వ్యాపారవేత్త డి ఎన్ సి వెంకన్న(72) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మణుగూరు ప్రజలకు, వ్యాపార వర్గాలకు, స్నేహితులకు, బంధువులకు తీరని లోటుగా మారింది. అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తిగా పేరు పొందిన వెంకన్న మరణం పట్టణంలో విషాదాన్ని మిగిల్చింది. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన వెంకన్న చిన్ననాటి నుంచే కష్టాలను ఎదుర్కొంటూ ఎదిగారు. మణుగూరు పట్టణానికి వచ్చిన ఆయన మొదట చిన్న వ్యాపారాలతో ప్రారంభించిన ఆయన, కృషి, పట్టుదలతో వ్యాపార రంగంలో ఎదుగుతూ అంచెలంచెలుగా విజయాలను సాధించారు. మణుగూరు పట్టణంలో దాదాపు 40 సంవత్సరాల పాటు ఆయన ప్రస్థానం కొనసాగింది. వ్యాపారంలో ఎదిగినా, తన మూలాలను మరచిపోని వ్యక్తిగా వెంకన్న పేరు తెచ్చుకున్నారు. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ఆయనకు అలవాటు. ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు ముందుండి తోడ్పాటు అందించేవారు. అందుకే ఆయన పేరు మణుగూరులో నలుగురి నోళ్లలో నలుగుతూ ఉండేది. మధ్యం వ్యాపారంలో అనేక ఏళ్లపాటు కొనసాగుతున్న ఆయనకు "డి.యన్.సి వెంకన్న" అనే పేరు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడంతో పాటు అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. తన దగ్గర పని చేసే వారిని కుటుంబ సభ్యుల్లా చూసుకునే వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉంది. ఎవరైనా సహాయం కోరితే వెనుకాడకుండా చేయూతనిచ్చేవారు.

విద్యార్థులకు, పేద కుటుంబాలకు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేస్తూ సమాజంలో మంచి పేరు సంపాదించారు. అందుకే ఆయనను స్నేహితులు, వ్యాపారస్తులు, స్థానిక ప్రజలు ఎంతో గౌరవంతో చూసేవారు. మణుగూరు పట్టణంలోని వ్యాపార వర్గాల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలిసిమెలిసి ఉండటం ఆయనకు అలవాటు. నవ్వుతూ మాట్లాడటం, సరదాగా ఉండటం, అవసరమైనప్పుడు సహా యం చేయడం ఆయన స్వభావం. అందుకే ఆయనకు విస్తృతమైన స్నేహి త వర్గం ఏర్పడింది. అలాంటి మంచి మనసున్న వ్యక్తి అకస్మాత్తుగా మన మధ్య లేకపోవడం మణుగూరు ప్రజలకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే వ్యాపారస్తులు, స్నేహితులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయనను కడసారి చూసే ందుకు అనేక రంగాల ప్రముఖులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# కుబేర అంజనేయస్వామి ప్రతిష్ట కరపత్రాలు ఆవిష్కరణ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి బీసీ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన కుబేర ఆంజనేయ స్వామి వారి ప్రతిష్టా మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను గ్రామస్తులు శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 24వ తారీఖు మంగళ తోరణం గణపతి సహిత కుబేర ఆంజనేయ స్వామి వారి జలాభిషేకము తదనంతరం గ్రామోత్సవము 25వ తారీకు గణపతి పూజతో ప్రారంభమై స్వామివారి ప్రాణ ప్రతిష్ట, అన్నదానము స్వామి వారి శాంతి కళ్యాణము బలిహరణ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. గ్రామస్తులు ఆడపడుచులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ ఇంద్రగంటి మహేష్ శర్మ, ఆచంటి శ్రీనివాసరావు, తేజావత్ బిక్కు, తేజావత్ సుక్కు, భూక్యా బాలాజీ, నల్లయన్ చంద్రం, భూక్య రాము, తేజావత్ మంగు, సుంకర నాగయ్య, వంగా సత్యనారాయణ, చిట్టూరు సత్యనారాయణ, షేక్ పాషా, మిట్టపల్లి నరేంద్ర, మిట్టపల్లి కిరణ్ కుమార్, అనుముల సాంబశివరావు, జిల్లెల్ల కృష్ణ, జె.వి సుంకర రామారావు, సింగిశాల రాంబాబు, మద్దెల రమేష్, బెజవాడ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో వెల్లివిరిసిన మత సామరస్యం

## -జామా మసీదులో ఘనంగా ఇఫ్తార్ విందు
## -పవిత్ర రంజాన్ మాసం సోదరభావానికి ప్రతీక
## -ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )-**
పవిత్ర రంజాన్ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందు కార్యక్రమాలు సోదరభావానికి, మత సామరస్యానికి నిలుస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని జామా మసీదులో శనివారం జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిభింబిస్తున్నాయని, రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు సోదరభావానికి నిదర్శనమని కొనియాడారు. ఈ పవిత్ర మాసం అందరి జీవితాల్లో సుఖశాంతులను నింపాలని వారు ఆకాంక్షించారు. నియోజకవర్గంలో మత సామరస్యాన్ని కాపాడటంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రముఖులు, మత పెద్దలు మరియు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు ఈ విందులో పాల్గొని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, 3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, మైనార్టీ సంఘాల నాయకులు, పట్టణ నాయకులు నయీమ్ ఖురేషి, అబీద్ హుస్సేన్, అస్మత్, తాజుద్దీన్, యాకుబ్ సహాబ్, షిరాజ్, యూసుఫ్, నేరెళ్ల రమేష్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, దర్గయ్య, పి సత్యనారాయణ చారి, మన్నాన్, ఫహీమ్, అజీజ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా 17వ వార్షికోత్సవం

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామం లోని శ్రీ షిరిడీ సాయిబాబా 17వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సాయి శ్రీధర్ తెల్లవారు జామున నుండి స్వామి వారికి సర్వాంగ అభిషేకం, పత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కలిపించారు. మహిళలు పాల్గొని పత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ ముక్కర రామక్రిష్ణ రెడ్డి, పీసీసీ సభ్యులు శీలం. ప్రతాప్ రెడ్డి,సాయి గణేష్ యూత్ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విహే ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసిన టాలీ విత్ జీఎస్టీ ఉచిత శిక్షణ కార్యక్రమం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్);**

వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ , ఖమ్మం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కాలేజీ ఖమ్మం విద్యార్థినుల కోసం నిర్వహించిన "టాలీ విత్ జీఎస్టీ ఉచిత శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. ఈ శిక్షణలో పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు ప్రత్యేక కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విహె వ్యవస్థాపకులు దేవకి వాసుదేవ రావు విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థినులు విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ శిక్షణలో భాగంగా విద్యార్థినులకు టాలీ విత్ జీఎస్టీ అకౌంటింగ్ పై ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడంతో పాటు స్వామి వివేకానంద జీవిత చరిత్ర, స్వదేశీ ఉత్పత్తుల వినియోగ ప్రాధాన్యత, మానవ విలువలు, సమాజం పట్ల బాధ్యత వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. అలాగే దేశ స్వాతంత్ర్య సమరంలో విశేష పాత్ర పోషించిన మహిళా స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలు గురించి కూడా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం పూర్తిగా గ్రోవెల్ గ్రూప్ సహకారంతో నిర్వహించబడింది. విద్యార్థినులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ, బయట టాలీ కోర్సు నేర్చుకోవడానికి ఎక్కువ ఖర్చు అవుతుందని, తాము ఆ ఫీజులు చెల్లించలేమని తెలిపారు. సంస్థ సహకారం మరియు విహె, కాలేజీ అధ్యాపకుల సహాయంతో తాము ప్రాక్టికల్ టాలీ జ్ఞానం పొందామని తెలిపారు .విద్యార్థినులు తరంగిణి, ప్రియాంక, రాధిక, రిషిత, లోహిత, సునీత తమ అభిప్రాయాలను పంచుకుంటూ ఈ శిక్షణ తమ రిజ్యూమ్‌లో అదనపు నైపుణ్యంగా నిలిచి భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు



పొందేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే ఈ శిక్షణను తమ జూనియర్లకు కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహె జనరల్ సెక్రటరీ గన్నవరపు చంద్రశేఖర్ , కాలేజీ ప్రిన్సిపాల్ వై. నాగేశ్వరరావు ఎస్.ఆర్.కే.వి ప్రిన్సిపాల్ సంతోష గౌతమ్, డిపార్ట్‌మెంట్ హెడ్ డా. రజిని , అధ్యాపకులు ఏటీపీ శోభారాణి, బి. లక్ష్మి, టి. వెంకటమణి , విహెటాలీ ట్రైనర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## నీతి నిజాయితీకి,అభివృద్ధికి మారుపేరు తుమ్మల

### -జిల్లా కాంగ్రెస్ కమిటీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

నీతి నిజాయితీకి మారు పేరు,మచ్చ లేని నాయకులు మంత్రి తుమ్మల అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అవాకులు చెవాకులు మానుకోవాలని హితవు పలికారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పువ్వాడ అజయ్ కుమార్ భూదాన్ పేదలను కల్లబొల్లి కబుర్లతో మభ్యపెడుతున్నారని ఈ భూములపై గత ప్రభుత్వ హయాంలో కోర్ట్ లో వేశారని అట్టి తీర్పు ఈనాటికి వెలువడిందని, మాజి మంత్రి పువ్వాడ పది సంవత్సరాలు కళ్ళు మూసుకొన్నావా,భూదాన్ పేదల దగ్గర గడ్డలలగా మారి వారిని మభ్యపెట్టి వారి దగ్గర డబ్బులు పోగుచేసుకొన్నారని, ఇకనైనా అనవసర ఆరోపణలు మాని అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అదే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాలుగు దశాబ్దాల చరిత్ర గల నీతి నిజాయితీకి జిల్లా అభివృద్ధికి ఏ విధంగా పాటుపడ్డారో జిల్లా ప్రజలందరికీ తెలుసని, తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గంలో గెలిచినప్పటి నుండి నియోజకవర్గం దినదినాభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు. అటువంటి వారిపై నిందలు వేయటం ఆకాశంపై ఉమ్మి వేసిన చందంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర ఐ యన్ టి యు సి అద్యక్షులు నరాల నరేష్ నాయుడు, నగర ఓ బి సి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల గోపాల్, కన్నం వైష్ణవిప్రసన్న కృష్ణ పాల్గొన్నారు.

## జిల్లా,మండల,పట్టణ, గ్రామ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు

### -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ కమిటీ ల ఏర్పాటు చేయనున్నట్టు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ ఐ సి సి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏ ఐ సి సి కార్యదర్శులు సచిన్ సావంత్,పెరుమాళ్ విశ్వనాథన్ ల సూచనల మేరకు జిల్లా లోని మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి లతో సంప్రదించి మార్చి 15 వ తేదీ లోపు జిల్లా కమిటీలను,మండల అధ్యక్షులను, మార్చి 25 వ తేదీ లోపు మండల, పట్టణ కమిటీలను, ఏప్రిల్ 30 వ తేదీ లోపు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ, గ్రామ వార్డ్ అధ్యక్షులు, ప్రతి బూత్ కి బూత్ లెవెల్ ఏజెంట్లను ఇద్దరి చొప్పున ఏర్పాటు చేస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు, అదే విధంగా ఈ కమిటీల ఏర్పాటు తర్వాత శిక్షణా తరగతుల కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

## సింగరేణి క్వార్టర్స్‌కు సోలార్ వెలుగులు







**సూర్య ప్రతినిధి ఖమ్మం**

సింగరేణి వ్యాప్తంగా కొత్తగా నిర్మిస్తున్న క్వార్టర్ల పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని సింగరేణి యాజమాన్యం సంకల్పించింది. ఇందులో భాగంగా ఇటీవల ఆయా ఏరియాల్లో నిర్మించిన, నిర్మించబోతున్న క్వార్టర్లపై 65.40 కోట్లతో 15వేల కిలోవాట్స్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేయనున్నారు ఇందుకోసం ప్రణాళిక సిద్ధం చేశారు. ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా ఖాళీగా ఉన్న స్థలాలు. ఓబి డంపు యార్డ్ లు, నీటిలో (తేలియాడే సోలార్ ఫ్లోటింగ్ పలకాలను) ఇలా పలుచోట్ల సోలార్ ప్లేట్లను ఏర్పాటు చేయగా తాజాగా సింగరేణి అధికారులు, ఉద్యోగుల క్వార్టర్లపై కూడా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రూఫ్ టాప్ లపై ఉన్న సామాగ్రిని, నీటి ట్యాంకులను తొలగించాలని ఆదేశాలు జారీచేశారు. సింగరేణిలో మొత్తం 12 ఏరియాలు ఉండగా సోలార్ రూఫ్ టాప్ ప్యానల్స్ 8 ఏరియాల్లో ఏర్పాటు చేయనున్నారు. మణుగూరు. శ్రీరాంపూర్ రామగుండం 1, 2 ,3 కొత్తగూడెం, కొత్తగూడెం కార్పొరేట్, భూపాలపల్లి తదితర ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. కొత్తగూడెంలో 1.995, మణుగూరు 2.730 రామగుండం1,760 రామగుండం 2, 2800. రామగుండం 3, 230 కొత్తగూడెం కార్పొరేట్ 2000, భూపాలపల్లి 3955, శ్రీరాంపూర్ 530 లలో పైన పేర్కొన్న కిలో వాట్లలో సోలార్ ప్యానల్ లు ఏర్పాటు చేయనున్నారు. పై కప్పులపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ తో ఉద్యోగులకు అందించే విద్యుత్ ను అనుసంధానించనున్నారు. వారి వాడకం పోను అందులో మిగిలిన విద్యుత్ను జెన్కో గ్రిడ్ కు అందించి విక్రయించనున్నారు. మిగులు విద్యుత్ కు జెన్కో డబ్బులు చెల్లించనుంది ఈ విషయంలో ఇప్పటికే ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు. "ఏనిగండ్ల శ్రీనివాస్ రావు" సీనియర్ జర్నలిస్ట్..

## స్త్రీ నిధి బకాయి లక్ష్యాలను నూరు శాతం సాధించాలి



**కల్లూరు మార్చి7(సూర్య న్యూస్)**

స్త్రీ నిధి బకాయి లక్ష్యాలను 100% సాధించాలని రీజినల్ మేనేజర్ రవీంద్ర నాయక్ వివో ఏ లకు ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను లక్ష్యాలను సాధించాలని స్త్రీ నిధి జిల్లా రీజినల్ మేనేజర్ ఉషోదయ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో కల్లూరు చెల్లింపుల్లో ముందంజలో ఉందని అన్నారు. శ్రీనిధి ద్వారా మహిళలు అనేక రంగాలలో జీవనోపాదులు ద్వారా లబ్ధి పొందారని, దాని ద్వారా వచ్చిన లాభాలను వసూళ్ల ద్వారా వచ్చిన నగదును ఆన్లైన్లో చెల్లింపులు చేయాలని కోరారు. ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు స్త్రీ నిధి ద్వారా రుణాలు పొంది అభివృద్ధి పొందేందుకు వివో ఏ కృషి చేయాలని కోరారు. మహిళ సమాఖ్య సభ్యులందరూ అవసరాలను తీర్చేందుకు శ్రీనిధి అందరికీ సహకరిస్తుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్ వేణుగోపాల చారి, ఏపిఎం అశోక రాణి ,సి ఆర్ పి లు కుసుమకుమారి, కళ, మండల సమైక్య కార్యదర్శి నాగమణి వివో ఏలు సిసిలు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఇల్లు

### - సుమారు రూ. 6 లక్షల ఆస్తి నష్టం.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం కందిమల్ల వారి బంజర గ్రామంలో ఓ ఇంటిలో షార్ట్ సర్క్యూట్ అయి ఇల్లు మొత్తం అగ్నికి ఆహుతయ్యింది. కందిమల్ల వారి బంజర్ గ్రామానికి చెందిన అనంతు వీరాంజనేయ చారి చెందిన పై అంతస్తులో ఉన్న రేకుల షెడ్డు ఇంటిలో ఉన్న వస్తు సామాగ్రి అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. ఇందిరమ్మ ఇంటి కోసం అదనపు ఖర్చులకు అప్పు చేసి మూడు లక్షల రూపాయలు చేసి ఇంటిలో భద్రపరిచాడు. అంతలోనే అగ్ని ప్రమాదంలో మూడు లక్షల రూపాయల నగదు తో పాటు బీరువాలోని మూడు కాసుల బంగారం, వెండి, పట్టు చీరలు ఇతర వస్త్రాలు, అగ్నికి ఆహుతయ్యాయి. గృహపకరణాలు రిఫ్రిజిరేటర్, ఇన్వెటర్, డబుల్ కాట్ మంచాలు, ఇతర వస్తు సామాగ్రి మంటలో కాలిపోయాయి. సుమారు ఆరు లక్షల విలువ చేసే ఆస్తి నష్టం వాటిలినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఇల్లు వస్తే కట్టుకుందామని పోగు చేసుకున్న నగదు పంటల్లో కాలి పోవడంతో బాధిత కుటుంబ సభ్యులు బోరున విలిపిస్తున్నారు. నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి యువకుడు మృతి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

యడ్ల బంజర్ గ్రామంలో విషాదం నెలకుంది. పల్లి మండలం ఎడ్లబంజర్ గ్రామానికి చెందిన బండ వెంకటేశ్వరరావు (20) శనివారం గ్రామ శివారులోని రామస్వామి కుంట చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. మృతుడు తన బంధువులు సంబంధించిన పశువులను మేపుతూ ఉంటాడు. శనివారం చెరువులో ఉన్న పశువులను బయటకు తరిమేందుకు ప్రయత్నించి ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వియం బంజర్ ఎస్ ఐ కే. వెంకటేష్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సై విచారణ చేపట్టారు.

# మాధారం వాసి అత్యవసర వైద్య చికిత్సకు రూ.2.50లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ మంజూరు పత్రం

### -అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి7ఊ మండలంలోని మాదారం గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతూ నేమ్స్ లో చేరినటువంటి వ్యక్తికి..ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన గుంపెనపల్లి విజయలక్ష్మి కి రూ. 2, 50,000విలువ చేసే ఎల్ వోసీ ( లెటర్ ఆఫ్ క్రెడిట్ )మంజూరైంది. తీవ్రమైన కీళ్ల నొప్పులతో బాధపడుతున్న బాధితురాలు ఇటీవల ఎంపీ రఘురాం రెడ్డిని కలిసి తన గోడును వెళ్ళబోసుకోగా మానవతా దృక్పథంతో స్పందించిన ఎంపీ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు.దీంతో నిజామ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు.రూ. 2.50లక్షలను కేటాయించగా.. ఆ మంజూరు పత్రాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి శనివారం



హైదరాబాద్ లోని తన నివాసంలో అందజేసి, విజయలక్ష్మి త్వరగా కోలుకొని,సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా.. తమ బాధ తెలుసుకొని వైద్య చికిత్స కు అండగా నిలిచిన పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శన..

### సీతారాంపురం సర్పంచ్ మూడు కిషోర్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి7 ఊసింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలను ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సీతారాంపురం గ్రామపంచాయతీ సర్పంచ్ మూడు కిషోర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు పాఠశాల హాస్టల్ భవనం వంట శాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, పిల్లలతో కలిసి భోజనం చేశారు.అలాగే విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను,మెనూను కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# సింగరేణి గ్రామంలోని పాఠశాల ప్రహారి పనులు ప్రారంభించిన సర్పంచ్ వీర ప్రతాప్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి7ఊ సింగరేణి గ్రామంలో భరత్‌నగర్ కాలనీలోని సింగరేణి ప్రాథమిక పాఠశాలకు మంజూరైన ప్రహారీ పనులను సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ) శనివారం ప్రారంభించారు.పాఠశాల ప్రహారి గోడకు స్థానికులు ఉపాధ్యాయులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు విన్నవించటంతో స్పందించిన ఎమ్మెల్యే డీఎంఎఫ్‌టీ నిధుల నుండి కాంపౌండ్ వాల్ కు రూ.5లక్షలు మంజూరు చేయటం జరిగింది.అట్టి నిధులతో పనులు ప్రారంభించారు.

ఈకార్యక్రమంలో కార్యదర్శి నెహ్రూ, హెచఎం జాకీర్‌బాబా, గ్రామపెద్దలు తలారి దేవప్రకాశ్,మైప నర్సింహా,జిలకర వెంకటాద్రి,బోగిళ్ల వెంకటేశ్వర్లు బొందల వెంటేశ్వర్లు,గొడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బ్యాండ్ వాయించే వ్యక్తి మరణించడంతో బ్యాండ్ మేళంతో దహన సంస్కారం

### నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన కాంపాటి వెంకటేశ్వర్లు వీరు 10 సంవత్సరాల వయసు ఉండగా ఇంట్లో నుండి వెళ్లిపోయి ఒంగోలులో 25 సంవత్సరాలు ఉండి తరువాత ఇంటికి వచ్చి మరల ఖమ్మం వచ్చి 25 సంవత్సరాలు ఖమ్మంలో నివసించి బ్యాండ్ మేళం లో మేళం వాయించి డబ్బులు కొట్టి పెళ్లిళ్లకు చావులకు వెళ్లేవాడు. అప్పుడప్పుడు స్వస్థలానికి వెళ్లి వచ్చి ఖమ్మంలోనే వేణుగోపాల్ నగర్ నందు నివసించేవాడు ప్రస్తుతం కాంపాటి వెంకటేశ్వర్లకి 60 సంవత్సరాలు వచ్చినాయి. మూడు నెలల క్రితం పక్షవాతం వచ్చి ప్రభుత్వ వైద్యశాలలో చేరి వైద్యం పొందుతూ ఆఖరి దశలో ఉండగా ప్రభుత్వ వైద్యశాల వారు వెంకటేశ్వర్లను డిశ్చార్జ్ చేసి అన్నం ఫౌండేషన్ కి అప్పగించినారు. అన్నం ఫౌండేషన్ లో గత పది రోజు లుగా నివసించి గత రాత్రి మృతిచెందగా ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి డెత్ డిక్లరేషన్ చేయించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి కుటుంబ సభ్యులను ఖమ్మం అన్నం ఫౌండేషన్ కి పంపించి కుటుంబ సభ్యుల సమక్షంలో మేళ తాళాలతో తెల్ల వస్త్రం పూలదండతో గౌరవించి బల్లేపల్లి వైకుంఠ ధామానికి తరలించి అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అన్నం శ్రీనివాసరావు స్వయంగా బ్యాండ్ మేళంతో దహన సంస్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది మృతుడు కంపాటి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సింగరేణి మండలంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో

### పలుగు పారా పట్టిన ఎంపీడీవో సర్పంచ్




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి7ఊమండలంలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో ప్రజా పాలన..ప్రగతి 99 రోజుల పనులు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన, ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక..అమలులో భాగంగా భాగ్యనగర్ తండా గ్రామపంచాయితీలో ముమ్మరంగా పనులు గుర్తింపు తో పాటు అక్కడే అయిపోయే పనులను చేస్తున్నారు, పరిశుద్ధ పనుల్లో శనివారం గ్రామంలో రోడ్ల, చెత్త ఏరివేత వంటి కార్యక్రమం లను చేయగా, ఎంపీడీవో శ్రీనివాసరావు,సర్పంచ్ బానోత్ హీరాలాల్ పాల్గొని పనులు చేశారు,అనంతరం మాట్లాడుతు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఈ ప్రణాళిక మంచిగా ఉపయోగ పడుతుందని ఈ కార్యక్రమలకు ప్రజలు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్,ఉప సర్పంచ్ భిక్కులాల్, వార్డ్ సభ్యులు గాంధీ, గ్రామస్తులు వీరన్న గిరి ప్రసాద్, వికాస్ పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఘనంగా మహిళ దినోత్సవం







**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మహిళా ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రోల్ ఆఫ్ ఉమెన్ అనే అంశంపై ఉపన్యాస పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ ఆకాశంలో సగభాగంగా ఉన్న మహిళలు రాజకీయ, సామాజిక, ఆర్థిక శక్తిగా ఎదగాలని కోరారు. మహిళల ప్రాధాన్యతను తెలియజేసేందుకు తమ పాఠశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందించామని తెలిపారు. మహిళలు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరీక్షా సామాగ్రి అందజేసిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



ఖమ్మం రూరల్ మండల పరిధిలోని పెద్దవెంకటగిరి ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షా సామాగ్రినిఅందించారని ప్రధానోపాధ్యాయులు దొడ్డాస్రవంతి తెలిపారు. పాఠశాల నుండి పదవతరగతి పరీక్షలకు హాజరవుతున్న ముప్పై మంది విద్యార్థినీ విద్యార్థులకు అడిగినదే తడవుగా పరీక్షాసామాగ్రిని, గతంలో పాఠశాల గ్రంథాలయానికి కుర్చీలు సమకూర్చిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు దొడ్డా స్రవంతి తెలిపారు. విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, వరలక్ష్మి, రమేష్, కృష్ణకుమారి, లక్ష్మణ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ భూముల్లో అక్రమంగా డబ్బులు వసూళ్లు చేసిన అరుగురిపై కేసులు నమోదు : సత్తుపల్లి ఇన్స్పెక్టర్

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల భూదాన్ భూములు, ప్రభుత్వ భూముల్లో దురాక్రమణకు పాల్పడి భాదితుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసి భూములను కేటాయించి మోసం చేసిన ఎన్కూర్ గ్రామానికి చెందిన పోనెబోయిన బేబీ, పోలెబోయిన ముత్తయ్య, కల్తి రామచంద్రయ్య, పడిగ యెర్రయ్య, షేక్ అక్తర్, కుంజా కృష్ణ పై కేసు నమోదు చేసినట్లు సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీ హరి తెలిపారు. వెలుగుమట్లలోని సై నెం.147,148,149 వద్ద ప్రభుత్వ భూమిని ప్లాట్‌గా ఇచ్చి, ఫోన్ ద్వారా రూ.45000/- మొత్తాన్ని తీసుకొని మోసం చేశారని సత్తుపల్లి మండలం, కిస్టారం గ్రామానికి చెందిన గుడిమల్ల స్పందన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మా సంస్థ ద్వారా భూమి కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం పట్టా ఇచ్చేలా చేస్తామని, జిల్లా కలెక్టర్ ద్వారా మీ పేర్లపై ప్లాట్‌ను మీకు అందజేస్తామని, ప్రతి ఫ్లాట్ 100 గజాలు ఉంటుందని, వాటిని పంపిణీ చేయడానికి ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఇస్తున్నామని, ప్లాట్లు లేని వారికి అలాంటి భూమి ప్లాట్లు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన కమిటీలో నేను కూడా సభ్యురాలిని మీకు అలాంటి ప్లాట్ కావాలంటే, మీరు కొంత డబ్బు చెల్లించాలని మోసపూరిత మాటలను నమ్మి రూ. 45000/- ఫోన్ పే చేసినట్లు తెలిపారు.

# వెలుగుమట్ల భూముల ఆక్రమణ కేసుల్లో ఐదుగురిపై కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

వెలుగుమట్ల ప్రభుత్వ భూముల్లో పట్టాలు ఇస్తామని నమ్మించి ఒక్కొక్కరి నుండి 40 వేల రూపాయలు వసూలు చేసిన ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు కొనిజర్ల ఎస్సై జీ సూరజ్ తెలిపారు. కొణిజర్ల మండలం, పెద్దమునగాల గ్రామానికి చెందిన పరికిపల్లి వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2021 నవంబర్ నుండి 2023 వరకు ఏన్కూర్ కి చెందిన పొన్నబోయిన బేబీ, (గ్రామ దీపిక) కల్తీ రామచంద్రయ్య UCCRI (ML) జిల్లా కార్యదర్శి, తాళ్లూరు కృష్ణ, కొప్పెర వెంకన్నల తో మాగ్రామం వచ్చి మాతో ఖమ్మం జిల్లా ఖానాపురం హవేలీ మండలంలోని వెలుగుమట్ల రెవెన్యూలో సర్వేనెంబర్ 147, 148, 149, లలో సుమారు 62 ఎకరాల భూదాన్ భూమి ఉన్నదని దానిని ప్రభుత్వం ప్లాట్లు చేసి పేదలకు ఇచ్చుటకు మాకు అప్పగించినారని తెలిపి ప్రస్తుతం కొత్త కలెక్టరేట్ ఆఫీసు దగ్గరలో ఉన్న మట్టి గుట్ట వద్ద ఇళ్ల ప్లాట్లు ఉన్నాయని, మీరు UCCRI (ML)సంస్థలో మీ పేర్లు నమోదు చేసుకొని మీరు డబ్బులు కడితే మీకు 100 గజాల స్థలము మీకు జిల్లా కలెక్టర్ గారి ద్వారా వాటికి పట్టాలిస్తారని చెప్పగా మా గ్రామానికి చెందిన తలారి రామకృష్ణ, పిట్టల శ్రీను అను వారు కూడా నిజమే అని నమ్మ పలకగా నేను, మా గ్రామస్తులు కోట బాలు, తేళ్ళూరి ప్రసాద్, సుంకర రాధాకృష్ణ, పిట్టల అనూష, బండారు రమాదేవి, గార్లపాటి నిర్మల, కట్ల రాజమ్మ ఇంకా సుమారు 30 మంది పైగానే వారి మాటలు నమ్మి మనిషికి రూ.40.000/-లు చొప్పున మేము పొన్నబోయిన బేబీ, కల్తీ రామచంద్రయ్య, తాళ్లూరు కృష్ణ, కొప్పెర వెంకన్నలకు తలారి రామకృష్ణ, పిట్టల శ్రీను అను వారి ద్వారా మా గ్రామం లోనే కొంత మంది నగదుగా మరికొంత మంది ఫోన్ పే ద్వారా ఇచ్చినమని, తర్వాత వారం దరూ మమ్మలను అట్టి వెలుగుమట్ల స్థలం వద్దకు తీసుకుని వెళ్లి అట్టి స్థలం చూపించి ఇదే స్థలమని చెప్పినారు. మేము వారి మాటలు నమ్మి మాతో పాటు కొనిజర్ల మండల చుట్టుపక్కల గ్రామాలు అయిన చిన్నమునగాల, కొనిజర్ల, గోపవరం గ్రామాల వారు కూడా డబ్బులు కట్టినారు. అక్కడికి పోయి వారు చూపించిన స్థలంలో రేకుల షెడ్లు వేసుకొని పట్టాల కొరకు ఎదురు చూస్తున్నాము, కాని మాకు ఇంతవరకు స్థలం ఇవ్వలేదు మేము కట్టిన డబ్బులు తీసుకున్న మరియు ఇప్పించిన వారిని ఎన్ని సార్లు అడిగిన సమాధానం దాటవేస్తూ, భూతులు తిడుతూ మీ దిక్కున్న చోట చెప్పుకోండి అని బెదిరిస్తున్నారని భాదితులు ఫిర్యాదు నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తునట్లు తెలిపారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు..

**-ఆరుగురిని అదుపులో తీసుకున్న పోలీసులు : ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్**

**రఘునాథపాలెం-సూర్య మేజర్ న్యూస్:**

రఘునాథపాలెం గ్రామ పరిధిలోని కొలనుకుంట చెరువు సమీపంలో కొంతమంది వ్యక్తులు 52 పేకముక్కలతో లోనా-బైటా డబ్బులు పందెంగా పెట్టి ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి నట్లు ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. రఘునాథపాలెం గ్రామానికి చెందిన (1) వానకు డోత్. (2)ధినకొండ.రాము (3). గుగులోత్. ఉపేందర్ (4)బత్తుల.వెంకన్న (5). దుంపా. గోపయ్య, (6). బానోత్.బాలాజీ అను వారిని పట్టుకొని వారి వద్ద రూ.1500/- రూపాయల నగదు, 52 పెకముక్కలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కౌన్సిలర్ సునీత





**వైరా సూర్య ఆర్సి :--**

వైరా మున్సిపాలిటీ 12వ వార్డులో అ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత శనివారం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదినేని సునీత అంగన్వాడి కేంద్రంలో ప్రతినెల మొదటి సంవత్సరం 10 నెలల చిన్నపిల్లలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం మరియు తల్లి పిల్లలకు బాలామృతం కోడిగుడ్ల పంపిణీ కార్యక్రమం ఏ విధంగా జరుగుతుంది అని తెలుసుకొని రిజిస్టర్ పరిశీలించారు ,అనంతరం అక్కడ ఉన్న చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించిన అనంతరం బాలామృతం కోడిగుడ్లను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, ఆర్పి బుడిగి సునీత, ఏఎన్ఎం శ్రీలత ఆశ వర్కర్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# పరీక్షా సామాగ్రి అందజేసిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్



**ముదిగొండ, మార్చి 7సూర్య మేజర్ న్యూస్:**

ముదిగొండ మండల పరిధిలోని పమ్మి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రి ని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చినట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షసామాగ్రిని పదవతరగతి విద్యార్థులకు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యారంగంలో పాఠశాలలకు వసతుల కల్పన, ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత అందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీ యమని ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్, బ్రహ్మం, మీరావలి, నిర్మల, నరేష్ పాల్గొన్నారు

# పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



**కొణిజర్ల, మార్చి 7సూర్య మేజర్ న్యూస్:**

విద్యారంగంలో పాఠశాలల అభివృద్ధికి, ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత అందిస్తున్న పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని పెద్దమునగాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షా సామాగ్రి ని సర్పంచ్ దేగల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సుంకరరాధాకృష్ణలతో కలసి తాము అందజేనట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

పరీక్షల సామాగ్రి పంపిణీ కార్యక్రమం లో గ్రామపెద్దలు అచ్చనశ్రీనివాసరావు, నల్లమోతు నర్సింహారావు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, నీలోఫర్, రామారావు, విజయనిర్మల, రాధారాణి, పద్మ, అనిల్, రాంబాబు, కృష్ణ, అరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా ఎఫ్‌డిఏ ప్రమాణాలతో 'గ్రావిటీ' ఔషధాలు

**– ప్రపంచస్థాయి నమ్మకాన్ని చూరగొంటున్న గ్రావిటీ ఫార్మా**
**– ఏడాదికి 1000 కోట్ల టాబ్లెట్లు తయారీ, నిపుణుల బృందంతో ముందంజ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
అమెరికా ఎఫ్‌డిఏ ప్రమాణాలతో నాణ్యమైన ఔషధాలను తయారు చేస్తున్న గ్రావిటీ ఫార్మా సంస్థ అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయతను సంపాదించుకుంటోంది. 2014లో హైదరాబాద్ పాషి మైలారంలో తయారై అమెరికాలో వ్యాపారం ప్రారంభమైన ఈ సంస్థ ప్రపంచ ఫార్మా రంగంలో ప్రముఖ స్థానాన్ని దక్కించుకుంటూ ముందుకు సాగుతోంది. అమెరికాలోని ప్రముఖ ఔషధ తయారీ సంస్థలలో టాప్ సంస్థల సరసన నిలుస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. అమెరికా ఎఫ్‌డిఏ ప్రమాణాలకు అనుగుణంగా ఇండియాలో తయారయ్యే ఈ గ్రావిటీ ఔషధాలు అమెరికాలోని ప్రముఖ ఫార్మసీ చైన్‌లైన వాల్‌గ్రీన్స్, వాల్‌మార్ట్, సీవీఎస్ వంటి స్టోర్లలో అందుబాటులో ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎఫ్‌డిఏ ఆడిట్‌లో సంస్థ ఎలాంటి లోపాలు లేకుండా ఉత్తీర్ణత సాధించడం ద్వారా తన నాణ్యతా ప్రమాణాలను మరోసారి నిరూపించుకుంది. ఇండియాలో 2025 జనవరిలో వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించిన ఈ సంస్థ ఇప్పటికే లక్షకు పైగా డాక్టర్ల విశ్వాసాన్ని పొందింది. గ్రావిటీ ఫార్మా తొలి వార్షికోత్సవ వేడుకలు వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. సుమారు నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆధునిక తయారీ కేంద్రంలో సంవత్సరానికి సుమారు 1000 కోట్ల టాబ్లెట్లు తయారవుతున్నాయి.




సంస్థలో 300 మంది పీహెచ్‌డీ నిపుణులు, 500 మంది ఎం.ఫార్మసీ ప్రొఫెషనల్స్‌తో కూడిన ప్రత్యేక బృందం పనిచేస్తోంది. ఆధునిక పరిశోధన, నాణ్యతా ప్రమాణాలతో సంస్థ ఔషధ రంగంలో ముంద ంజలో నిలుస్తోంది. కార్డియాక్ హెల్త్, డయా బెటిస్ నియంత్రణ, సెంట్రల్ నర్వస్ సిస్టమ్ ఆరోగ్యం, సాధారణ ఆరోగ్యం వంటి విభాగాల్లో గ్రావిటీ పలు ఔషధాలను అందిస్తోంది.
అత్యాధునిక సాంకేతికతతో నిపుణుల బృందం పనిచేస్తూ సంస్థను అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తోంది. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ధీరజ్ గోరుకంటి నాయకత్వంలో సీఓఓ తిలక్, ఇండియా బిజినెస్ జీఎంలు నరేష్, వినోద్, కృష్ణ కిశోర్, న్యూరో విభాగం జీఎం నరేందర్ సహకారంతో సంస్థ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం న్యూరో సొసైటీ జనరల్ సెక్రటరీ ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కె. జగదీష్ బాబు, అధ్యక్షులు డాక్టర్ పి. అసాధారన్, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ జి.వి. మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**ఖమ్మం రూరల్,మార్చి 07సూర్య న్యూస్**
ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రూరల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జగదీష్,సర్పంచ్ బండి సతీష్,ఉప సర్పంచ్ షేక్ దావూద్,మాజీ ఏఏపిసి చైర్మన్ పప్పుల విజయ,మాజీ ఎస్ ఎం సి చైర్మన్ పప్పుల రమణ,మాజీ జెడ్పీటీసీ పెరుమాళ్లపల్లి మోహనరావు లు మాట్లాడుతూ...విద్యార్థులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలు ప్రతి సంవత్సరం కల్పిస్తున్నామని,గత ఏడాది 10వ తరగతి లో 100శాతం ఉత్తీర్ణత సాధించామని వారందరికీ ఇచ్చిన మాట ప్రకారం ప్రోత్సాహకాలను,నగదు బహుమతులను అందజేశామని, ఈ సంవత్సరం కూడా మంచిగా చదువుకొని గ్రామానికి, గురువులకు,తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పప్పుల రమాదేవి రిటైర్డ్ ఉద్యోగి ప్రతి సంవత్సరంలానే ఈసారి కూడా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు ,పెన్నులు అందించారు.గతేడాది ఉత్తీర్ణత సాధించిన మొదటి,రెండవ,మూడవ స్థానంలోని విద్యార్థులకు మాజీ జెడ్పీటీసీ మోహనరావు 3వేల 500 నగదును అందజేశారు.2వ వార్డు సభ్యులు తంగెళ్లపల్లి నారాయణమ్మ విద్యార్థులకు కంపాస్ బాక్స్, స్కేల్స్,పెన్సిల్స్ అందజేశారు. అలాగే కొత్తగా ఎన్నికైన ఏఏ పిసి చైర్మన్ రమాదేవి కి స్వాగతం పలుకుతూ





మాజీ చైర్మన్ విజయకు వీడ్కోలు సన్మానం చేసిన అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగులమీరా,సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్,రిటైర్డ్ ఆర్.ఐ. కనకయ్య,ఉపాధ్యాయులు సతీష్,పార్వతి, కమల,వార్డు సభ్యులు కందుల భాస్కర్,గుండె తిరపయ్య, మోత్కురి లక్ష్మయ్య,విద్యార్థిని,విద్యార్థులు,ఆఫిస్ సబార్డినేట్ రఫీ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# భూదాన్ భూముల్లో అక్రమంగా డబ్బులు వసూళ్లు చేసిన అరుగురిపై కేసులు నమోదు: సత్తుపల్లి ఇన్స్పెక్టర్



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**–ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల భూదాన్ భూములు, ప్రభుత్వ భూముల్లో దురాక్రమణకు పాల్పడి భాదితుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసి భూములను కేటాయించి మోసం చేసిన ఎన్కూర్ గ్రామానికి చెందిన పోనెబోయిన బేబీ, పోలెబోయిన ముత్తయ్య, కల్తి రామచంద్రయ్య, పడిగ యెర్రయ్య, షేక్ అక్తర్, కుంజా కృష్ణ పై కేసు నమోదు చేసినట్లు సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీ హరి తెలిపారు.వెలుగుమట్లలోని సై నెం.147,148,149 వద్ద ప్రభుత్వ భూమిని ప్లాట్‌గా ఇచ్చి, ఫోన్ ద్వారా రూ.45000/– మొత్తాన్ని తీసుకొని మోసం చేశారని సత్తుపల్లి మండలం, కిస్టారం గ్రామానికి చెందిన గుడిమల్ల స్పందన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మా సంస్థ ద్వారా భూమి కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం పట్టా ఇచ్చేలా చేస్తామని, జిల్లా కలెక్టర్ ద్వారా మీ పేర్లపై ప్లాట్‌ను మీకు అందజేస్తామని, ప్రతి ఫ్లాట్ 100 గజాలు ఉంటుందని, వాటిని పంపిణీ చేయడానికి ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఇస్తున్నామని, ప్లాట్లు లేని వారికి అలాంటి భూమి ప్లాట్లు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన కమిటీలో నేను కూడా సభ్యురాలిని మీకు అలాంటి ప్లాట్ కావాలంటే, మీరు కొంత డబ్బు చెల్లించాలని మోసపూరిత మాటలను నమ్మి రూ. 45000/– ఫోన్ పే చేసినట్లు తెలిపారు.

# వెలుగుమట్ల నిర్వాసితులకు,వెలుగుమట్ల భూధాన్ భూమిలోనే ఇండ్లు నిర్మించాలి

**–సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ప్రభుత్వం అన్యాయంగా ఇండ్లు కూల్చివేసి రోడ్డు పాలు చేసిన, వెలుగు మట్ల నిరాశ్రయులందరికీ, భూదాన్ భూమిలోనే స్థలాలు కేటాయించి, ఇండ్లు నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి 15 నాటికి బాధితులందరికీ, ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గులు పోస్తామని, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. జిల్లా అధికారులు, బాధితులను అయోమయానికి, ఆందోళనకు గురి చేస్తున్నారని, యిక్కడ ఇవ్వమని, సొంత గ్రామాలల్లో ఇస్తామని, అక్కడికి వెళ్లాలని అంబేద్కర్ భవన్, ౧జణు బిల్డింగ్ లు, ఖాళీ చేయాలని వత్తిడి చేయటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. బాధితులందరికీ స్థలాలు కేటాయించి, ఇండ్లు ప్రారంభించే దాకా ఎక్కడికి వెళ్లరని ఆయన స్పష్టం చేశారు. సిపిఎం తో సహా వామపక్ష పార్టీలు కూల్చిన చోటనే వారికీ యివ్వాలనిప్రభుత్వ అధికారులకు చెప్పిన విషయాన్ని నున్నా గుర్తు చేశారు. 15–20 సంవత్సరాల క్రితం, బతక లేక వలస వచ్చి, ఖమ్మంలో కూలి పనులతో బతుకుతున్న వారిని, గ్రామాలకు తరమి వేసే చర్యలు మానుకోవాలని అధికారులను కోరారు. బాధితులకు న్యాయం జరిగే జూవీ వామపక్ష పార్టీలు,ప్రజాసంఘాలన్నీ వారికి అండగా ఉంటామని, దానికోసం ఎటువంటి పోరాటాల కైనా వెనకాడ బోమని తెలియజేశారు.

# విద్యాబుద్ధులు నేర్పల్సిన ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దారుణం

**– వెంటనే కీచక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి.**
**–ఏ.ఐ.ఎస్.ఎఫ్,ఏ.ఐ.వై.ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ,పి.డి.ఎస్.యు,యూ.ఎస్.ఎఫ్. ఐ వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా.**





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
విద్యాబుద్ధులు నేర్పల్సిన ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దారుణం అన్ని వెంటనే కీచక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలనీ ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికల.రామకృష్ణ, ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకుడు చింతల.రమేష్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్,పి.డి.ఎస్.య జిల్లా అధ్యక్షుడు మస్తాన్,యూ.ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి బోట్ల.సాగర్ లు డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మంలోని ఖాజీపుర ప్రభుత్వ హై స్కూల్ లో విద్యార్దినిలా పట్ల అసభ్యంగా ప్రవర్తించిన హిందీ బోధిస్తున్న హర్షద్ అనే ఉపాధ్యాయుడునీ వెంటనే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేస్తూ ఏ.ఐ.ఎస్.ఎఫ్,ఏ.ఐ.వై.ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ,పి.డి.ఎస్.యు,యూ.ఎస్.ఎఫ్.ఐ వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు నినాదాలు చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికల.రామకృష్ణ,ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా నాయకుడు చింతల.రమేష్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్,పి.డి.ఎస్.య జిల్లా అధ్యక్షుడు మస్తాన్,యూ.ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి బోట్ల.సాగర్ లు మాట్లాడుతూ గత కొంతకాలంగా పాఠశాలలో విద్యార్థినిలా పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ,ప్రైవేట్ భాగాలపై చేతులు వేస్తూ తీవ్రంగా లైంగిక వేధింపులకు పాల్పడటం దారుణం అన్ని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే విద్యాబుద్ధులు నేర్పల్సిన ఉపాధ్యాయుడే నీచానికి పాల్పడటం దారుణం అన్ని వెంటనే కీచక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలనీ, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బుర్రా.మనోజ్,పి.డి.ఎస్.యు జిల్లా నాయకుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడుగా మారిన ఎంపీడీఓ యర్రయ్య

-పాఠశాల తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

-ఎక్కడా చెత్త కనిపించకుండా...క్లీన్ పాఠశాలలు గా ఉండాలి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఎంపీడీఓ యం.యర్రయ్య ఉపాధ్యాయుడు గా మారి...పాఠాలు బోధించారు...విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు...నోట్ పుస్తకాలను తనిఖీ చేశారు...బోర్డు పై అక్షరాలు వ్రాసి...విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు...వారి తో పాటు కలిసి బోజనాలు చేశారు. నేలకొండపల్లి మండలం లోని ముజ్జుగూడెం ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంపీడీఓ యం.యర్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు.తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయుడు గామారి విద్యార్థుల కు పాఠాలు బోధించారు. బోర్డు పై వ్యాక్యం వ్రాసివిద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వారి ప్రగతి సామర్థ్యాలనుపరిశీలించారు.నోట్ పుస్తకాలను తనిఖీ చేశారు.బోధన గురించి విద్యార్థులు పలు విషయాలు అడిగి వివరాలు సేకరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఇంటి వద్ద ఉన్నామనే భావన కలిగేలా





పాఠశాలలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి.బి. చలపతిరావు,గ్రామ సర్పంచ్ బొడ్డు వసంత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో

-బిజెపి జండా ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కోశాధికారి.దేవకి





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని శ్రీకర గార్డెన్ ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆదేశాల మేరకు పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 మండల ప్రశిక్షణ శిబిరం బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు పార్టీ జెండా ఆవిష్కరించి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మూల సిద్ధాంతం కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి వివరించారు.సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా ఈ కార్యకర్త బూత్ స్థాయి లీడర్స్ ప్రజలకు వివరించాలని సూచించారు.ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కారం మార్గం చూపాలని తెలిపారు. రాష్ట్ర జిల్లా నాయకులు బిజెపి మండల కమిటీని అభినందించారు.ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు వాసకి దేవకీ రావు,నున్న రవికుమార్, గల్లా సత్యనారాయణ, మంద సరస్వతి,వేల్పుల సుధాకర్,జ్వాలా నరసింహారావు, దుర్గాప్రసాద్ రెడ్డి,భవనాసి దుర్గారావు,మల్లెబోయిన గోవిందరావు,బాజా రామకృష్ణ,సూరేపల్లి జ్ఞాన రత్నం,మన్నె కృష్ణారావు, సయ్యద్ మోహినిద్దీన్, ఖందరబోయిన వెంకటరమణ, కందరబోయిన గోపి,కొండ హర్ష వర్ధన్,మన్నే రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ పంటల సర్వే ను శరవేగంగా పూర్తి చేయాలి

-కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

డిజిటల్ పంటల సర్వే ను శర వేగంగా పూర్తి చేయాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు యం. సతీష్ సూచించారు .మండలం లోని ముజ్జుగూడెం, బైరవునిపల్లి లో పంటల సర్వే నమోదు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వాలంటీర్ల కు పలు సూచనలు చేశారు.స్థానిక రైతు పోలంపల్లి నాగేశ్వరరావు నూతనంగా సాగు చేస్తున్న డాన్ 75 అనే వరి పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పాలేరు డివిజన్ లో డిజటల్ పంటలు సర్వే ను సకాలంలో పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పంటల నమోదు ను ఎప్పటికప్పుడు ఏవోలు పర్యవేక్షించాలని. సూచించారు.వరి పంటలలో తెగుళ్ల పై అప్రమతంగా ఉండాలని సూచించారు.అనంతరం రైతు వేదిక లో చెత్త చెదారం ను తొలిగించే



కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి.యం.రాధా, వ్యవసాయ విస్తారణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలోని నిజాంపేట్ ప్రాంతంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో

పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..





ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఖజూర్ పండును తినిపిస్తూ ఇఫ్తార్ విరమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.మత సామరస్యాన్ని కాపాడుతూ అందరం కలిసి ముందుకు సాగితేనే సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు.అల్లా దయ అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని,రాష్ట్ర ప్రజలు మరియు ఖమ్మం ప్రజలు సుఖసంతోషాలతో,సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం అల్లా అనుగ్రహంతో మరింత శుభాలు, శాంతి, సౌభాగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు.అదే విధంగా ఖజ= నాయకత్వంలోని దీ=ా ప్రభుత్వ కాలంలో రంజాన్ సందర్భంగా అందించిన రంజాన్ తోఫా కార్యక్రమాన్ని ఆయన గుర్తు చేశారు. నిరుపేద ముస్లింలకు ఆ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉండేదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధంగా రంజాన్ తోఫాను అర్హులైన పేదలకు అందించేలా చర్యలు తీసుకుంటే మంచిదని అభిప్రాయం వ్యక్తం చేశారు.అనంతరం ఖమ్మం నగరంలోని ఖిల్లా ప్రాంతంలో మహమ్మద్ నజీముద్దీన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలను కలుసుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలిపుకున్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ మక్బుల్,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,టౌన్ మైనారిటీ అధ్యక్షుడు షంసుద్దీన్,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, నజీముద్దీన్, ముజాహిద్,పాషా, జవాద్,అజాంచోటు, తౌసిఫ్,షబ్బీర్, మున్నా,చంటి, అజీమ్,గురుమూర్తి, ఇజారుద్దీన్, మైనార్టీనాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలికల పట్ల అసభ్య ప్రవర్తన..

# టీచర్‌కు దేహశుద్ధి!

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

ఖమ్మంలోని ఖాజీపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం బాలికలను వేధిస్తున్నాడన్న ఆరోపణలపై హిందీ ఉపాధ్యాయుడు అర్షద్ పాషాపై విద్యార్థుల తల్లిదండ్రులు దాడి చేశారు. పాఠశాలకు చేరుకున్న తల్లిదండ్రులు అతడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. వన్ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## చీపురు పట్టి వీధులు శుభ్రం చేసిన సర్పంచ్ గద్దల నరసింహారావు





వైరా రూరల్(సూర్య న్యూస్):- స్థానిక మండల పరిధిలోని పాలడుగు గ్రామ సర్పంచ్ గద్దల నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించి చీపురుపట్టి వీధుల్లో ఊడ్చి క్లీన్ అండ్ గ్రీన్ కు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మొత్తం 99 రోజులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలడుగు బస్టాండ్ నుండి ప్రభుత్వ పాఠశాలల వరకు ఉన్న చెత్తను మొత్తం చీపురు కట్టలతో ఊడ్చి వాటిని ఎత్తు ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలను అట్టడుగు స్థాయి వర్గాల ప్రజల వరకు అందేటట్లు చేయడమే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వేముల కిరణ్ కుమార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లు , పెన్నులు పంపిణీ

**– ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో.**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: స్థానిక ఎన్టీఆర్ కాలనీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు శనివారం నాడు 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పరీక్ష ఫ్యాడ్లు మరియు పెన్నులు విద్యార్థులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహనా కమలపాషా, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు,సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు బండారు శరత్ చంద్ర,జగన్మథం శ్రీను, దూదిపాల రాంబాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు...

## సత్తి లింగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలపరిధి లోని రాయి గూడెం గ్రామానికి చెందిన సత్తి లింగమ్మ వృద్ధాప్య అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించడం జరిగింది. శనివారం నాడు జరిగిన వారి దశదిన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సత్తి లింగమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కన్నతల్లి లేని లోటు ఆ కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చిందని విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి సమయంలోనే ధైర్యం కోల్పోకూడదు అని, వారి కొడుకులకు, కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రుకి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు రమాదేవి గుగులోతు రవి, ఉప సర్పంచ్ పరిమిశెట్టి సాంబయ్య, సత్తి సైదులు సత్తి లింగయ్య, సత్తి నరసయ్య సత్తి చిట్టిబాబు, చిన్న బోయిన సత్యం ఉబ్బని రాములు చిన్నబోయిన రామకృష్ణ, గుగులోతు మంగ, బాస్, శివుడు,గుగులోతు కిషన్ కానబోయిన బిక్షం బాధావత్ నాగరాజు, పాటిబండ్ల ప్రసాదు, ఓరుగంటి యుగంధర్ ఒట్టే బాబు ఒట్టే కోటయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెడకంటికి దక్కిన అరుదైన గౌరవం

**-నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పెడకంటి,-పెడకంటికి నూతన వధూవరులు శాలువాలతో ఘన సన్మానం**



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 7 : మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు పరిధి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగలూరు నరసింహారావు వివాహ శుభకార్యానికి (రిసెప్షన్) సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు ప్రముఖ న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత బి ఆర్ ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు 18 వ వార్డు కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ (కృష్ణయ్య) ఆయన అనుచరులతో కలిసి ఇట్టి రిసెప్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి వివాహ వేడుకల్లో భాగంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ మహిళా ఉప సర్పంచ్ రాచమల్ల జానకి కుమారి నాగేశ్వరరావు దంపతులు నూతన వధూవరులు పెడకంటికి ప్రత్యేకంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చారుగుండ్ల కిరణ్ కుమార్ ప్రముఖ చిత్రకారులు బి వి (ఆర్టిస్ట్) కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు ఉబ్బన వెంకటరత్నం అజ్మీర జమలయ్య మోర్తాల పిచ్చిరెడ్డి శీలంశెట్టి కిరణ్ కుమార్ కొటికలపూడి కళ్యాణ్ కిషోర్ కాసిమల్ల పావనం బసవయ్య ఇంతియాజ్ కాసుమని ముప్పవరపు శ్రీను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులుగా డాక్టర్ కాపా మురళి కృష్ణ



వైరా సూర్య ఆర్సి :-- ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షులుగా డాక్టర్ కాపా మురళి కృష్ణ కు నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు గా నియమించిన తెలంగాణ రాష్ట్ర డాక్టర్స్ సెల్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డికి, నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,రాజ్యసభ్యురాలు ేంణుకాచౌదరి, పార్లమెంట్స భ్యులురామ సహాయంరఘురామిరెడ్డి ,శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్, మట్టా రాగమయి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ లకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పటిష్ట పరచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా పాటు పడతానని,కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,కాంగ్రెస్ నాయకులు తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్ రాయి లు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**-విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అద్భుతం**

**-విద్యార్థినీ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వరకా సేవలు అమోఘం**

**-పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ఆశాభావం వ్యక్తం**



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 7 : స్థానిక మున్సిపాలిటీ ఎంపీపీస్ పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమం ప్రజా పాలనలో బాగంగా ఈ రోజు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ గారు, మరియు ఏ యం సీ మహిళా చైర్మన్ భాగం నీరజ మా 15 వార్డు పుర కౌన్సిలర్ యాస నాగమణి శ్రీకాంత్ పాఠశాలను సందర్శించి పాఠశాల అభివృద్ధి కొరకు మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు పాఠ్యంశాలు జరుగుతున్న విధానాన్ని, క్రమశిక్షణను గమనించారు అలాగే కలెక్టర్ ప్రవేశ పెట్టిన ఈసీర్ ప్రోగ్రాంలో ఎవరీ చిల్డ్రన్ రీడింగ్ లో బాగంగా విద్యార్థుల పటిమను, ఇంగ్లీష్ ప్రావీణ్యతను చూసి ప్రశంశించారు. ఈసీర్ కార్యక్రమ సమయంలో విద్యార్థుల కొరకు స్ఫూర్తి ఫౌండేషన్ ధాతల సహకారంతో 2 నెలలు పాటు అందించిన ఆల్పాహారం చిక్కీలు, మిల్లెట్స్ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకూ స్వయంగా మున్సిపల్ చైర్మన్ గారే విద్యార్థులకు అందించి, ధాతలకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో బాగంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి చాలా రుచికరంగా వండారని ప్రశంశించారు. ఉమెన్స్ డే అడ్వాన్స్ గా పాఠశాల మహిళా ఉపాధ్యాయునీలను, స్కావాంజర్ ను, మహిళా వంటవారిని, హెల్పర్స్ ను కూడా శాలువా, బొకేలతొ సత్కరించారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ అడ్వాన్స్ సందర్బంగా ఏ యం సీ మహిళా చైర్మన్ భాగం నీరజ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శాలువా, పుష్ప గుచ్చం తో సన్మానించారు.

# మహిళలే మహారాణులు- పలువురు వక్తలు





**ఖమ్మం, సూర్య ప్రతినిధి.** గతం కంటే ప్రస్తుతం మహిళలు ప్రవేశించని రంగం, రాణించని రంగాలు ఏమీ లేవని, అన్నింటా మహిళలు దూసుకుని పోతు న్నారని, కేవలం ఇళ్లు మాత్రమే కాకుం డా మొత్తం సమాజాన్ని తమ భుజాన మోస్తూ సంరక్షి స్తున్న వారంతా.. మహిళలే కాబట్టి మహిళలే మహారా ణులని పలువురు వక్తలు పేర్కొ న్నారు. శనివారం ముందస్తు అంతర్జా తీయ మహిళ దినోత్సవాన్ని రఘునాథ పాలెం మండల కేంద్రంలో గల నిర్మాణం కానున్న సేవా లాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో వీరనారీ మణుల ఆశయసాధన సమితీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మహిళల ప్రాశస్త్యాన్ని, ప్రాధాన్యతను నేటి సమాజంలో వారి ఔనత్యాన్ని ప్రస్తావిస్తూ ప్రసంగించారు. తొలుత వీరనారీమణుల ఆశయ సాధన సమితీ గౌరవ సలహాదారులు, ముఖ్య అతిథి చిట్యాల స్వేత మాట్లాడుతూ.. సమాజంలో గల ద్వంద్వ ప్రవృత్తని ఎండగట్టాలని మహిళలకు తగిన గౌరవం ఇస్తామంటూనే వారిని అగౌరపరిచే పరిస్థితుల మధ్య మనం జీవిస్తున్నామని వీటికి ఎదురీదుతూనే ప్రతిఘటనాత్మక పోరాటాలు చేయాలని అప్పుడు మనకు విజయాలు దక్కతాయని అన్నారు. మహిళలు తలుచుకుంటే అసాధ్యమనేది ఏదీ లేదని, కుంగిపోకూడదని మన మీద ఇల్లు, సమాజమే ఆధారపడి ఉండగా మనం వెనుకడుగు వేయకూడదని అన్నారు. నేటి తరం చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ముందడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మిస్సెస్ ఇండియా ఫస్ట్ రన్నరప్ ఎంఏ. ఫర్హా మాట్లాడుతూ.. పురుషులతో సమా నంగా సమాజంలో ఉన్నటువంటి మహిళలు సామాన్య మహిళలుగా మిగలకూడదని అనుకుంటే వారు ముందుకొచ్చి



జ్ఞానాన్ని సముపార్జించుకోవాలని కోరారు. మహిళలు వివక్షతకు, ఆత్మ న్యూనతకు కూడా గురికాకూడదనుకుంటే వారంతా జ్ఞానం కోసం .., ఆ జ్ఞానానికి విద్యాభ్యాసన అత్యంత ఆవశ్యకత అని అన్నారు. ఇదే సమయంలో తమ ఆరోగ్యం, తమ ఆర్థిక భద్రతలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని విషయాల్లో పరిపూర్ణత సాధించాలని అప్పుడు మహిళలకు ఎలాంటి అవరోధాలు ఉండవని తెలిపారు. సామాజిక ఉద్యమకారిణి విజయలక్ష్మీ మాట్లాడుతూ.. సమాజంలో అత్యధిక సంఖ్యాక వర్గంగా మన మహిళలే ఉన్నారని గతంలో వలే కాకుండా నేడు మనం మహారాణులు గా సమాజంలో ప్రభావ శీలులు గా జీవిస్తున్నామని అన్నారు. కారణం విద్య కాబట్టి ప్రతీ ఒక్కరు చదువుకోవాలని సూచించారు. రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూ.. నేడు అన్నింట మహిళలే దూసుకుని పోతున్నారని అన్నారు. మహిళలకు తగిన ప్రోత్సాహం అందజేస్తే వారు మంచిగా రాణిస్తారని పేర్కొన్నారు. మహిళల పట్ల వివక్షతను ప్రదర్శించకూడదని వారికి తగిన సహకారం అందజేస్తే మంచిదని తాను కూడా మహిళల పట్ల సానుభూతితో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటానని అన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితీ జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్




పీఎస్ బాణోత్ భద్రు నాయర్, రఘునాథపాలెం సర్పంచ్ గాజుల క్రిష్ణ, గిరిజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ వీరన్న నాయక్ లు ప్రసంగించగా నాయకులు భూక్యా జ్యోతి, కె.స్పందన, జాన్సీ, నాగమణి, సరోజిని, బాణోత్ ఉషా, వి.భద్రమ్మ, కవిత, లక్ష్మీ, సుభద్ర, రంగమ్మ, లక్ష్మీ నాయక్, బి. లక్ష్మీ, విజయ, షరీఫా బేగం, ప్రమీల, నద్యా నాయక్, బాలు నాయక్, సంజీవరావు, దాసరి శ్రీనివాస్, రవి నాయక్, లక్ష్మణ్ నాయక్, యాకేష్, విజయ, శ్రీనివాస చారీ, వీరన్న, డాక్టర్ రామకోటీ, నాగరాజు, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-మార్చి 15వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ను ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం పూర్తి చేయాలి**

**-వైరా, కొణిజర్ల మండలాలలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొని పారిశుధ్యం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):** పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచి, ప్రజలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం వైరా, కొణిజర్ల, మండలాలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విస్తృతంగా పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైరా మండలం కేంద్రంలో చేపడుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డా. కాపా చంద్రకళ, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఆంగన్‌వాడీ కేంద్రాలు, వార్డులలో పేరుకపోయిన చెత్త, పిచ్చి మొక్కలు, రోడ్డు ప్రక్కన డ్రెయినేజీ మురుగు తొలగించే పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. శిధిలావస్థలో ఉన్న అంగన్ వాడీ కేంద్రం కు నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వైరాలో 100 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వస్తే, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో ఒక సవాలుగా స్వీకరించి విజయవంతం చేయాలని అన్నారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన అంశాలను ఈ కార్యక్రమంలో పూర్తయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమం ద్వారా 99 రోజులకు ముందు, 99 రోజుల తర్వాత ఖచ్చితమైన ప్రత్యేక మార్పు కనబడే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వచ్చే వినతులను స్వీకరించి వాటిని త్వరితగతిన




పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందుకున్న వారి వివరాలను గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. కలెక్టర్ తన పర్యటనలో కొనిజర్ల మండలం పెద్దగోపతి లో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వెల్పుల విజేత, తహసీల్దార్లు సురేష్, అరుణ, ఎంపిడివోలు సక్రునాయక్, వైరా మున్సిపల్ కమీషనర్ గురులింగం, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కుమార్, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ ప్రారంభం

**-పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**
**-జెండా ఊపి ప్రారంభించిన చైర్మన్,వైస్ చైర్మన్**



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా కౌన్సిలర్లను, మున్సిపల్ మహిళా సిబ్బందిని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా సన్మానించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటూ వారి సేవలను ఎమ్మెల్యే అభినందించారు. మహిళలకు సమాజంలో మరింత గౌరవం, అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అనంతరం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, యువతతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మున్సిపాలిటీ కార్యాలయం నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా స్థానిక కూడలి వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న వారు పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మొదటి 15 రోజులు పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు కలిసి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పరిసరాలను శుభ్రం చేస్తూ స్వచ్ఛత కార్యక్రమాలను ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల ఫలాలను ప్రతి ఇంటికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరిస్తే అశ్వారావుపేట మున్సిపాలిటీ రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా నిలుస్తుందని అన్నారు.ప్రజాపాలన 99 రోజుల కార్యాచరణలో భాగంగా పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలను దశలవారీగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి వార్డులో ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, కౌన్సిలర్లు, దేరంగుల ప్రసాద్, దగ్గుమల్లి మౌనిక, చిన్నంశెట్టి శ్రీను, కట్ట సింధుజ, కొట్టే నాగ సునీత, షేక్ రహీన, కారం కనకదుర్గ, మిండా హరిబాబు, నార్లపాటి మహేష్ బాబు, ఆ రమ్య, మోర్ల రాజేశ్వరి, దండ బత్తుల ఆదిలక్ష్మి, తిరుమల శెట్టి వెంకన్న బాబు, షేక్ నూర్జహాన్, నార్లపాటి దివాకర్, మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రివేణి స్కూల్‌లో ఘనంగా ఫన్ ఫెస్ట్, ఫెయిర్వెల్ సంబురాలు








లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్న్యూన్)–స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలలో వార్షికోత్సవం, 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హెచ్.ఓ.డి డిపార్ట్మెంట్ అఫ్ పాతలజీ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ డాక్టర్ రాజకుమార్ విచ్చాశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను కళాదృష్టికి వెలికి తీస్తాయన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శను చూసి తన బాల్యాన్ని గుర్తు తెచ్చుకున్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.అలాగే ప్రతి విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అమూల్యమైన జ్ఞానాన్ని, అపారమైన అనుభవాన్ని ఇస్తుందని తెలిపారు.అనంతరం కృష్ణవేణి కళాశాల కరస్పాండెంట్ మాచవరపు కోటేశ్వరరావు, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం గురించి వివరిస్తూ జీవితంలోతల్లి,తండ్రుల కష్టాన్ని గుర్తించి వారికి ఎంతో విలువలు ఇవ్వాల్సిందిగా తెలిపారు.తదనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి.ఈ కార్యక్రమంలో సిఆర్ఓ.కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 10వ వార్డు లో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం

**– ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కనకయ్య**



ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక 10 వ వార్డు లో ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకున్న లబ్ధిదారు హస్యా భీ, వార్డు కౌన్సిలర్ మెరుగు కార్తీక్ కోరిక మేరకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. అనంతరం ఆసియా బి కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి జీవితాల్లో ప్రభుత్వం వెలుగు నింపిందని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు దేశంలోనే అగ్రస్థానంలో నిలిచాయన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, మున్సిపాలిటి వైస్ చైర్మెన్ పెండేల రాజు,మాజీ మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,10వ వార్డు కౌన్సలర్ మెరుగు కార్తీక్,నాయకులు గందె సదానందం,స్థానిక నేతలు రియాజ్, అంజిబాబు,రెడ్డి ,అక్రం,రఫీ, రామ్మూర్తి తదితరులు పాల్గోన్నారు.

# ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

**–ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ కిరణ్ మిత్ర**

ఇల్లందుఆర్సి ,సూర్య(మేజర్ న్యూస్)–అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ సుభాష్ నగర్ పాఠశాల నందు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈఓ ఎం.ఉమా శంకర్, స్థానిక సర్పంచ్ మంగమ్మ ఆటల పోటీలను ప్రారంభించడం ద్వారా కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఇల్లెందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర మాట్లాడుతూ సమాజంలో పేరొందిన అనేకమంది మహిళలను ఆదర్శంగా తీసుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని, విద్య ద్వారా మాత్రమే వ్యక్తులకు మంచి గుర్తింపు,గౌరవం లభిస్తుందని కాబట్టి ఉపాధ్యాయులంతా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని కోరారు. ఈ మహిళా దినోత్సవ కార్యక్రమానికి మండలంలోని మహిళా ఉపాధ్యాయులంతా ఎక్కువ సంఖ్యలో హాజరై,ఎంతో ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొని, ఆకర్షణీయమైన బహుమతులు పొంది సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఉమా కుమారి,వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు జయరాజు, కృష్ణయ్య,జి. రాజు ,రమేష్, లక్ష్మీనారాయణ, ఏ రమేష్, ఏ రాంబాబు, వెంకటేశ్వర్లు, ఏమేల్యా, శ్రీనివాస్, ఈశ్వర్, రాంబాబు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులుపాల్గొన్నారు.



# శాంతి విద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ ఫేర్ వేడుకలు





ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచన సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే ఈ కార్యక్రమమే సైన్స్ ఫేర్ యొక్క ముఖ్య ఉద్దేశమని మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ కొమరం శాంతారావు అన్నారు. ఈ మేరకు శనివారం మండల పరిధిలోని శాంతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫేర్ కార్యక్రమం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ శాంతారావు, వికార్ జనరల్, రెవరెండ్ ఫాదర్ తప్పెట సౌరి, స్థానిక విచారణ గురువులు జేసు ప్రసాద్, గట్ల అరుణ్ పాలు రాజు, విజయ రావు జయనంద్, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య హాజరై విద్యశాఖ అధికారి శాంతారావు చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గైడ్లెన్స్ పై పలువురు ఫాదర్లు,ఎంఈఓ శాంతారావు రేసు ఎల్లయ్య, మాట్లాడుతూ... విద్యార్థులలో దాగి ఉన్నటువంటి సృజనాత్మకత, నైపుణ్య శక్తిని వెలికి తీయవచ్చని విద్యార్థుల తమ కొత్త ఆలోచనలను పరిశోధన ఫలితాలను, ప్రదర్శించడం ద్వారా వారి సృజనాత్మకతను వెలికి తీయవచ్చని అన్నారు. నైపుణ్యాలతో కూడిన చక్కటి ఇంగ్లీష్ మీడియం విద్య భవిష్యత్తు తరాలకు మంచి పునాదినిస్తుందన్నారు. పాఠశాలలోని విద్యార్థులను విద్య రంగంలో ధారాళంగా ఇంగ్లీషులో చదవడం,మాట్లాడడం ఎంతో చక్కగా విద్యార్థులను విద్యాభివృద్ధి బాటలోకి ముందుకు నడిపించి విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసినందుకు ప్రిన్సిపల్ సిస్టర్ మహిత, వారి ఉపాధ్యాయ స్టాఫ్ బృందానికి వారు అంకితభావంతో పని చేసినందుకు వారికి ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, సిస్టర్ ప్రశాంత, టీచర్స్ సెమి, జ్యోతి,సహన, శిరోమణి, వెన్నెల, సింధు, ఆయ లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హెచ్ ఎస్ యానంబైల్‌లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహణ



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్పీ హెచ్ ఎస్ యానంబైల్ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వి.ఉమారాని. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో మహిళల గొప్పతనం, సమాజ అభివృద్ధిలో వారి పాత్ర గురించి ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థులు మహిళా సాధికారతపై ప్రసంగాలు చేసి, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని ఆకట్టుకున్నారు. కొందరు విద్యార్థులు మహిళల గౌరవం, సమాన హక్కుల ప్రాముఖ్యత గురించి సందేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా బలమైన ఆధారమని తెలిపారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.కార్యక్రమం చివరలో విద్యార్థులకు మహిళలను గౌరవించాలని, వారి కష్టాన్ని గుర్తించాలని సూచిస్తూ మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు.

## బీటీ రోడ్డు ఫారెస్ట్ క్లియరెన్స్ అనుమతులు మంజూరు పట్ల డీఎఫ్ఓ గారికి వినతి పత్రం



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–జిల్లా అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్ఓ కృష్ణ గౌడ్‌ను మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతమైన ఆళ్లపల్లి మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గ్రామపంచాయతీ సమస్యలపై సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ప్రత్యేక చొరవతో పట్టు వదలని విక్రమార్కుడి లాగ సర్పంచ్ వజ్జ ఉమా, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి కార్పొరేషన్ మేయర్ మూడో గణేష్ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో డీఎఫ్ఓ కృష్ణ గౌడ్, ఎఫ్‌డిఓ వి.బాబు కలిసి పెద్ద వెంకటాపురం పంచాయతీకి బీటీ రోడ్డు నిర్మాణం, త్రీఫేస్ లైన్ విద్యుత్ సౌకర్యం కొరకు అనుమతులు కావాలని డీఎఫ్ఓ గారికి వినతి పత్రం అందజేశారు. వెంటనే డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ సానుకూలంగా స్పందించి తక్షణమే విచారణ చేసి త్వరలోనే అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద వెంకటాపురం గ్రామస్తులు వజ్జ చిరంజీవి, నవీన్, తాటి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**–డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాద్**

**–ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ**

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రసాద్ సందర్శించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు.శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో మండల పరిధిలోని ప్రజలకు ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, డెంటల్, గైనకాలజి, జనరల్ విభాగాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో పలు గ్రామాల నుంచి వచ్చిన రోగులను పరిశీలిస్తున్న డాక్టర్లతో డిప్యూటీ డీఎం హెచ్ఓ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు మొత్తం 99 రోజులపాటు చేపట్టనున్న కార్యాచరణను వివరించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతిరోజు వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా 99 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా నిర్వహించాలని,ప్రభుత్వ లక్ష్యాన్ని అందుకోవాలని డిప్యూటీ డీఎం హెచ్ఓ ప్రసాద్ సూచించారు.అనంతరం ఆరోగ్య కేంద్రంలోనిమందుల స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది హాజరు, రోగులకు సంభందించిన పలు రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ తేజశ్వి, కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సుజన్, నాగజ్యోతి, తిరుపతిరావు, అఖిల్, సింధూజ, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది,ఏఎన్ఎం,ఆశా లు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీలో సామూహిక సీమంతం, అక్షరాభ్యాసాలు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–టేకులపల్లి సెక్టార్ బేతంపూడి పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. బేతంపూడి పంచాయతీ సర్పంచ్ ఉకే సునీత చిన్నారులకు అక్షరాభ్యాసాలు నేర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పౌష్టికాహారం ఆవశ్యకతపై వివరించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్భిణిగా ఉన్న సమయం నుంచి బిడ్డ పుట్టేవరకు టీకాలు ఇవ్వడం, కాన్పు జరిగేంత వరకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోగ్గల సుధీర్, వైద్య సిబ్బంది హెచ్ఎస్ వేంకటేశ్వరు, ఏఎన్ఎంఎస్ ఎల్లమ్మ, లక్ష్మి, ఆశ, స్వరూప, అంగన్వాడి టీచర్, సుగుణ, అరుణకుమారి, నరసమ్మ, లలితకుమారి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్దే లక్ష్యంగా దూసుకుపోతున్న అడుసు మిల్లి



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– డివిజన్ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన లక్ష్యంగా 40 వ డివిషన్ కార్పొరేటర్ అడ్సుమిల్లి సాయి బాబా దూసుకుపోతున్నారు.40 వ డివిషన్ లో స్వయంగా పర్యవేక్షిస్తూ కాలువలు తీపిస్తున్నారు. శనివారం డివిజన్ పరిధి పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రజలనుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చెత్త, చెదారం వ్యర్థాలు పేరుకుపోయిన డ్రైన్ పూడికతీత పనులు పరిశుద్ధి కార్మికులతో చేపట్టారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన కార్పొరేటర్ కు డివిజన్ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు ముత్యాల విశ్వనాధం, సిపిఐ మండల కార్యదర్శి విసంశెట్టి పూర్ణ చంద్రరావు సిపిఐ నాయకులు శేఖర్ బాబు శనగరపు శ్రీనివాస్,44 వ డివిజన్ కార్పొరేటర్ విశ్వేశ్వరరావు కొమ్మవరపు ఆదమ్, మల్లేష్, శ్యామ్, గుణ, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో 5వ తరగతి లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**–అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ మండలలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని లో 5వ తరగతి లో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం..చందు, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ బాలసుబ్రమణ్యం తెలిపారు. అడ్మిషన్ బ్రోచర్ ను ఆవిష్కరించిన హెచ్ ఎం చందు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 5వ తరగతి లో 40 సీట్లు (న్యూ అడ్మిషన్), బ్యాక్ లాగ్ సీట్లు 6వ తరగతి 7సీట్లు,9వ తరగతిలో 4సీట్లు ,10వ తరగతిలో 1సీటు మొత్తం 12సీట్లు ఉన్నాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో హెచ్‌ఎం, ఫిజికల్ డైరెక్టర్‌తో పాటు స్టాఫ్ సెక్రటరీ ఎస్.బాలు, స్వరూప రాణి,సతీష్ కుమార్,ఇంగ్లీష్ బాలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అభ్యుదయ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ పట్టణంలోని అభ్యుదయ పాఠశాల (ప్రభుత్వ ఉన్నత పాఠశాల)లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షలకు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ పాల్గొని విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిల్స్‌ను అందజేశారు. ఈ నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని సుమారు 120 మంది విద్యార్థులకు ఈ పరీక్ష సామాగ్రిని అందించడం జరిగింది. ఈ సందర్భంగా కట్ట సతీష్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ భవిష్యత్తును లక్ష్యంగా పెట్టుకొని కష్టపడి చదివి మంచి స్థానాలను సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థుల చదువులకు అవసరమైన సహాయాన్ని సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ తరఫున భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల విద్యార్థులకు ఇలాంటి సహాయం అందించినందుకు పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం కట్ట సతీష్ ని ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్ మరియు రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి మూడ్ వీరన్న, పాల్వంచ టౌన్ ఆర్ఎల్‌డీ పార్టీ అధ్యక్షులు పొట్ట పింజర బ్రహ్మానంద రావు, జిల్లా విద్యార్థుల విభాగం అధ్యక్షులు పృథ్వీ నాయక్, జిల్లా మైనారిటీ సంఘ అధ్యక్షులు బన్నీ విజయ్, మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ కె, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ, ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ మెటీరియల్ అందజేత



గుండాల,సూర్య (మేజర్ న్యూస్)– మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 38 మంది పదవ తరగతి విద్యార్థులకు మండల కేంద్రంలోని గాజంగి ఉష ఎగ్జామ్స్ మెటీరియల్ అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరగనున్న 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై మండలానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– స్వర్గీయ గోనెల నారాయణ, సతీమణి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గోనెల విజయ లక్ష్మి మృతి కాంగ్రెస్ పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటు అని కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి అన్నారు. శనివారము గోనెల విజయ లక్ష్మి స్వగృహానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా గోనెల విజయ లక్ష్మి చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించి ,రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం అయన మాట్లాడుతూ గోనెల విజయ లక్ష్మి కుటుంబం కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. గోనెల విజయ లక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతలపూడి శేఖర్ , చుంచుపల్లి సర్పంచ్ వీరన్న, చుంచుపల్లి మండల నాయకులు కిషన్, నాయకులు బాలిశెట్టి సుందర్ రాజు, పోస్టాఫీస్ వాసు, బత్తుల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలు వద్దు- ప్రభుత్వ పాఠశాలలు ముద్దు కార్యక్రమం విజయవంతం.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయటంలో భాగంగా ఈనెల 6, 7న ప్రైవేటు పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అనే నినాదానంతో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మన ఊరి బడిలోనే చదువుకుందామని నినాదాలు చేస్తూ ఎర్రగుంట ,జగ్గు తండ గ్రామంలలో విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక వేషధారణలో ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ బడి ప్రాధాన్యతను వివరిస్తూ ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాలలో పెరిగిన సాంకేతిక బోధనోపకరణాలైన ఐఎఫ్ పి టీవీలు, డిజిటల్ టీవీలు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం,ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, ఉచిత దుస్తులు, ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది. ఇప్పటికే ప్రైవేటు పాఠశాలల వారు క్యాంపెయిన్ ప్రోగ్రాం నిర్వహించడంతో వారిని దీటుగా ఎదుర్కొని ప్రభుత్వ బడి బలోపేతానికి చేసిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకటేశ్వరరావు, సుధారాణి, లచ్చిరాం,శోభ, కామేష్,వెంకన్న, నరేష్ , శిల్పిషా , స్వర్ణలత, కవిత, పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక విధానాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్

**–రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి**

**– కోడి అమరేందర్.**



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–. కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక విధానాన్ని వ్యతిరేకిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం అశ్వాపురం టిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం జనాభా ప్రాతిపతకం ప్రకారం 2 విడతాల్లో విడుదల చేసిన డబ్బును పాత (మాజీ) సర్పంచ్ లకు వెళ్ళావాల్సిన డబ్బును కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 3 సంవత్సరాల పరిపాలన నడుస్తున్న గాని, పంచాయతీలకు రావాల్సిన నిధులు గాని కార్మికులకు ఇవ్వవలసిన జీతాలు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులను సమకూర్చాలని ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇంత వరకు ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా గ్రామ పరిధిలో ఉన్నటువంటి ప్రజలు కడుతున్న పన్నులు తో మరియు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం కాలం గడుపుతుందన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల కొరకు విడుదల చేసిన బడ్జెట్ కి ఆ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గానికే పూర్తి అధికారం ఉంటుంది అయినా కూడా అధికారులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తున్నారన్నారు. పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు వారికి ఇవ్వాల్సిన జీతాలు నెలలు నెలలు ఇవ్వకుండా ఉన్న పరిస్థితుల్లో సర్పంచులు, కార్యదర్శులు గ్రామపంచాయతీ కార్మికులు చేయవలసిన పనులను చేపడుతున్నారు అని అన్నారు...అంతే కాకుండా పంచాయితీ కార్మికులకు ఇవ్వాల్సిన జీతభాత్యాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల నుంచి లేదా జనరల్ ఖాతా నుంచి ఇవ్వాల్సి ఉంది...ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రావాల్సిన న రాష్ట్ర నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేసారు...లేని పక్షాన బిఆర్ఎస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష బాధ్యతతో సంబంధిత అధికార కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, బి ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెలమడుగు -1 అంగన్వాడీ కేంద్రంలో ఏఎల్ఎం ఎస్ సి ఏర్పాటు

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –మండలపరిధిలోని మల్లెల మడుగు అంగనవాడి1 సెంటర్లో (ఏఎంఎల్‌సి)అంగన్వాడీ లెవెల్ మానిటరింగ్ అండ్ సపోర్ట్ కమిటీ. మీటింగ్ నిర్వహించారు. ఈ కమిటీలో మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు సర్పంచ్‌చైర్మన్‌గా , ఆశవర్కర్,గర్భిణీ, 7–3 సంవత్సరాలపిల్లలతల్లి, 3–6 పిల్లల తల్లి, సైన్స్ టీచర్, రిటైర్ ప్రభుత్వఉద్యోగి, కిశోరాబాలిక, విఓ ప్రతినిధి, విఓ ప్రతినిధి, అంగవాడిటీచర్ కన్వీనర్ గా ఉంటారు. ఈ కమిటీకి హాజరైన సభ్యులు సర్పంచ్ మచ్చా. నరసింహరావు. ఉపసర్పంచ్. జి.మహేష్.వార్డ్ నెంబర్ కొమరం శ్రీను స్కూల్ టీచర్ హిరాని గారు. వివో ప్రతినిధి ఎంఎంఎస్ అధ్యక్షురాలు కుంజ. సునీత. విఓ. ప్రతినిధి కోడెం శ్రీలత. మామిడి శ్రావణి. అంగన్వాడీ టీచర్. రెడ్డి. అరుణ పాల్గొన్నారు ఈ కమిటీ ప్రతినెల మీటింగ్ కి హాజరు కావాలని తెలియసారు.



# బైకు దొంగను పట్టుకున్న పోలీసులు

**- ఆరు వాహనాల స్వాధీనం.**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచ రూరల్ ఎస్ ఐ తన సిబ్బంధి తో శనివారం ఉదయం 9 గంటల సమయంలో సోములుగూడెం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఒక వ్యక్తి భద్రాచలం వైపు నుండి పాల్వంచ వైపుకు బైక్ మీద వస్తు మా పోలీస్ వారిని చూసి వెను దిరిగి అనుమాన స్పదం గా వెళ్ళు చుండగా ఎస్ ఐ తన సిబ్బంధి తో అట్టి వ్యక్తిని పట్టు కొని తన వివరాలు, అట్టి బైక్ (టిఎస్04ఈజె 2901) గ్లామర్ కు సంబంధించిన డాక్యుమెంట్స్ వివరాలు అడిగారు. తన వివరాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సుబ్బంపేట గ్రామానికి చెందిన సొంతపురి రమేష్ అని చెప్పి ఇట్టి బైక్ కు సంబంధించిన డాక్యుమెంట్స్ తన దగ్గర లేవు అని , గ్లామర్ బైక్ ను కొద్దిరోజుల క్రితం కేశవాపురం లోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ దగ్గర దొంగతనం చేశానని చెప్పాడు. అలాగే ఇంకా ఏమైనా చేశావా అని అతన్ని ఆడగగా తాను మద్యానికి, కోడి పందాలకు, పేకాట లాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి సులబంగా డబ్బులు సంపాదించుట కొరకు దొంగ తనాలకు అలవాటు పడి గత ఆరు నెలలుగా జిల్లా లోని కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు ప్రాంతాలలో సుమారు 18 బైక్ లను దొంగతనం చేయడం జరిగింది అని తెలిపాడు . అందులో 06 బైక్ లను స్వాదినం చేసుకోవడం జరిగింది. మిగతా బైక్ లు కూడా ఏక్కడ దొంగతనం చేశాడో అట్టి వివరాలు తెలియజేయడం జరిగింది.

# ఇల్లందు లక్ష్మి రచనకు సివిల్స్ లో ఉత్తమ ర్యాంక్



**- శుభాకాంక్షలు తెలిపిన ఇల్లందు పట్టణ ప్రజలు**



ఇల్లందుఆర్సి,సూర్య(మేజర్ న్యూస్)-దైనందిన జీవితంలో కృషి,పట్టుదల,సాహసం ఉంటే సాధించలేనిది అంటూ ఏమీ ఉండదని రుజువు చేసింది బానోత్ లక్ష్మి రచన. శుక్రవారం విడుదలైన సివిల్స్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి దేశం మొత్తంలోనే 178 వ ర్యాంకును సాధించి ఇల్లందు కీర్తి పతాకాన్ని ఎగురవేసింది. వివరాల్లోకి వెళితే ఇల్లందు పట్టణం కాకతీయ నగర్ కు చెందిన బానోత్ వెంకటరమణ తులసమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, పెద్ద కూతురు లక్ష్మీ రచన, రెండవ కూతురు మేఘన. ఇల్లందు పట్టణంలో పుట్టి పెరిగిన వెంకటరమణ ప్రస్తుతం హైదరాబాదులోని విప్రో సంస్థలో సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా, తల్లి ఈఎస్ఐ వైద్యశాలలో గైనకాలజిస్ట్ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా చెల్లి మేఘన బెంగళూరులోని ఒక సాఫ్ట్వేర్ సంస్థలో పనిచేస్తున్నారు. సివిల్స్‌లో ర్యాంకు సాధించిన లక్ష్మీ రచన హైదరాబాదులో జన్మించినప్పటికీ నర్సరీ, ఎల్కేజీ వరకు స్థానిక మార్గదర్శిని పాఠశాలలో చదివారు. అనంతరం ఫస్ట్ క్లాస్ నుండి టెన్త్ వరకు కూకట్ పల్లి శ్రీ చైతన్య పాఠశాలలో చదివి స్కూల్ టాపర్‌గా నిలిచారు. అనంతరం ఇంటర్మీడియట్ కూడా శ్రీ చైతన్య కళాశాలలో అభ్యసించి అత్యున్నత మార్కులను సాధించారు. ఈ మేరకు ప్రభుత్వం లక్ష్మీ రచనకు ఎన్ టి ఎస్ సి స్కాలర్షిప్ కూడా మంజూరయింది. అనంతరం ఎలక్ట్రికల్ ఇంజనీర్ సీటును ఐఐటి ఇండోర్(ఎంపీ)లోసాధించింది. సివిల్స్ లో మూడు పర్యాయాలు ప్రయత్నించినప్పటికీ ర్యాంక్ సాధించకపోవడంతో ఏమాత్రం వెనుకకు వెళ్లకుండా గెలుపు వెనకనే పరిగెత్తుతూ నాలుగో సారి విజయం సాధించింది. గతంలో ఇంటర్వ్యూ వరకు వెళ్లిన లక్ష్మీ రచనను కేంద్ర ప్రభుత్వం రెండు నెలల క్రితం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ గా నియమించగా ప్రస్తుతం ఆమె లూతియానాలో శిక్షణ పొందుతున్నారు.

**-ఆ కుటుంబంలో అన్ని ర్యాంకుల పంటలే**

సివిల్స్ లో 178 ర్యాంకులు సాధించిన లక్ష్మి రచన కుటుంబం నేపథ్యం చూసినట్లయితే అందరివి ర్యాంకుల పంటలే. వెంకటరమణ తండ్రి భద్రం ఒక సామాన్య దర్జీ, తల్లి లక్ష్మి గృహిణి. పేద కుటుంబం నుంచి వచ్చిన ఈ దంపతులది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రం. సుమారు 50 సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువు కోసం ఇల్లందు కు వచ్చారు. జగదంబ సెంటర్లోని ఒక అద్దె ఇంట్లో ఉంటూ టైలర్ గా జీవనం గడుపుతున్న వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు కలిగారు. భద్రం ఎంతో క్రమశిక్షణతో పెంచిన పెద్ద కుమారుడైన వెంకటరమణ ఉన్నత చదువుల్లో రాణించి విదేశాల్లో ఉద్యోగం సాధించారు. రెండవ కుమారుడైన సతీష్ ఎంటెక్ పూర్తి చేసి ప్రస్తుతం కొండగట్టు జే ఎన్ టి యు లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, ఆయన భార్య వరంగల్ ఎన్ఐటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా కూతురు వేణు కుమారి (పూర్ణ )వైద్య విద్య పూర్తి చేసే హైదరాబాదు నగరంలో ప్రముఖ డెర్మటాలజిస్ట్ గా చందానగర్లో ప్రైవేటు వైద్యశాలను నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రుల క్రమశిక్షణలో పెరిగిన ముగ్గురు సంతానం ఉన్నత పదవులను సాధించడంతో ఇల్లందు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# నాణ్యతకు అధిక ప్రాధాన్యతనిస్తూ లక్ష్యాలు సాధించాలి

**- ఇకపై రోజు వారి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా**

**- ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యంగా పనిచేయాలి**

**- ఏరియా జీఎంలకు సిఅండ్ ఎండి ఆదేశం**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- నిర్దేశిత లక్ష్యాల సాధనతో పాటు ముఖ్యంగా నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యత గల బొగ్గును మాత్రమే వినియోగదారులు కోరుతున్నారని, ఈ దిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా సింగరేణి సంస్థ ఛైర్మన్ఎండి డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా, నాణ్యత తదితర అంశాలపై సంస్థ డైరక్టర్లతో, కార్పొరేట్ జనరల్ మేనేజర్లతో, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది పలు కారణాల వల్ల నెలవారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొంత వెనుకబడి ఉన్నామని, అయినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ప్రతీ రోజూ సంస్థకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు తమ ఏరియాల్లో సాగుతున్న ఉత్పత్తి ప్రక్రియను వివరించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు బొగ్గు మార్కెట్లో వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యత గల బొగ్గును మాత్రమే స్వీకరిస్తున్నారని, కనుక బొగ్గు పరిమాణం కన్నా బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రతీ అధికారి, ఉద్యోగి ఈ దిశగా శ్రమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్, ఫైనాన్స్) గౌతమ్ పొట్రు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, కార్పోరేట్ జిఎంలు, అన్ని ఏరియాల జిఎంలు, అధికారులు పాల్గొన్నారు

# కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరికి ఘన సన్మానం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమాజ సేవలో విశేషంగా సేవలందిస్తున్న కొల్లి ఫౌండేషన్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కొల్లి కల్పనా చౌదరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రశంసా పత్రం అందజేసి, మహిళల అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో కొల్లి ఫౌండేషన్ చేస్తున్న సేవలను అధికారులు అభినందించారు. సమాజ సేవలో ముందుండి పనిచేస్తున్న కొల్లి ఫౌండేషన్ కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీర బాబు, కార్పొరేషన్ మేయర్ గణేష్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెలినా తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న పాల్వంచలో అథ్లెటిక్స్ ఎంపికలు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన పాల్వంచ, శ్రీనివాస్ కాలనీ, స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే. మహీధర్ తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈ నెల 15వ తేదీన హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర రిలే కార్నివాల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు.

**-ఎంపికలు:**

14 సంవత్సరాల లోపు బాలబాలికలకు -- 60 మీటర్లు, 600 మీటర్లు, 20 సంవత్సరాల లోపు బాలబాలికలకు మరియు స్త్రీ, పురుషులకు -- 100 మీటర్లు, 400 మీటర్లు పరుగు పందెం. జిల్లాలోని క్రీడాకారులు 9వ తేదీ ఉదయం 8 గంటలకు పాల్వంచ, శ్రీనివాస్ కాలనీ గ్రౌండ్‌లో జిల్లా అథ్లెటిక్స్ కోచ్ నాగేందర్ వద్ద రిపోర్ట్ చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు: 9963659598 ను సంప్రదించాలని కోరారు.

## పవిత్ర రంజాన్ మాసం సోదరభావానికి ప్రతీక - ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- పవిత్ర రంజాన్ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందు కార్యక్రమాలు సోదరభావానికి, మత సామరస్యానికి నిలుస్తున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని జామా మసీదులో శనివారం జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మైనార్టీ సంఘాల నాయకులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



# వికె కోల్ మైన్ బొగ్గు ఉత్పత్తిని సింగరేణి కార్మికులుతోనే తియ్యాలి



**సత్తుపల్లికి డిప్యుటేషన్ పై పంపిన కార్మికులను వెంటనే వీకే కోల్ మైన్ లో నియమించాలి**

**–సి ఎండీ కి వినతిపత్రం అందచేసిన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియాలో వీకే కోల్ మైన్స్ బొగ్గు ఉత్పత్తి లేకపోవడంతో అక్కడ నుంచి డిప్యూటేషన్ పై సత్తుపల్లి కి పంపించిన కార్మిక వర్గాన్ని తిరిగి కొత్తగూడెం రప్పించాలని గుర్తింపు సంఘమై ఏఐటిసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. కాగా కొత్తగూడెం ఏరియా వీకే కోల్ మైన్‌లో సంస్థ (సి అండ్ ఎండీ)బుద్ధ ప్రకాష్ జ్యోతి కొత్తగూడెం ఏరియాకు వచ్చిన ఆయనకు వినతిపత్రం అందించారు. అంతేగాక సిఎండి చేతుల మీదుగా బొగ్గు రవాణాను ప్రారంభించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ఎఐటియుసి,బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు మరియు కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్ ఆధ్వర్యంలో చైర్మన్ కి వీకే కోల్ మైన్ లో పలు సమస్యలపై వినతిపత్రం అందచేశారు.అనంతరం ఎఐటియుసి నాయకులు మాట్లాడుతూ గౌతంఖని ఓపెన్ కాస్ట్ మూసివేసిన తరువాత జెవిఆర్ ఓసికి డిప్యూటేషన్ పై పంపిన కార్మికులను వెంటనే తిరిగి వీకే కోల్ మైన్ లో నియమించాలని కోరారు. అదేవిధంగా కోల్ క్రషర్స్, బొగ్గు రవాణా అన్నీ కూడా సింగరేణి సిబ్బంది తోనే నడిపించి కొత్తగూడెం ఏరియా మనుగడను కాపాడాలని కోరారు.అదేవిధంగా వీకే కోల్ మైన్‌లో సరిపాడ సిబ్బంది లేక సరైన ఇన్ఫ్రాస్ట్రక్షన్స్ లేక ఇబ్బంది పడుతున్నారని,వాటిపై కూడా దృష్టిసారించి వెంటనే సమకూర్చాలని డిమాండ్ చేశారు.కొత్తగూడెం ఏరియాలోని వికె కోల్ మైన్ ప్రైవేటీకరణ చేసినట్లయితే కొత్తగూడెం లో సింగరేణి కార్మికుల సంఖ్య తగ్గిపోతే కొత్తగూడెం ఏరియా లో ప్రజానీకం, వ్యాపారవర్గం కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా మనుగడ లేకుండా పోతుంది ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టిపరిస్థితిలో డిప్యుటేషన్ మీద వెళ్ళిన కార్మికులను తిరిగి వీకే కోల్ మైన్ లో నియమించి వీకే కోల్ మైన్ ను సింగరేణి కార్మికులు తోనే నడిపించాలన్నారు. ,కొత్తగూడెం ఏరియా మనుగడను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, వైస్ ప్రెసిడెంట్ రాములు, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ హుమాయిన్, పిట్ కార్యదర్శిలు ఏం ఆర్ కే ప్రసాద్,మధు కృష్ణ,కమల్, సౌజన్య, నాయకులు హీరాలల్, మెంగన్ రవి,బండారి మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ లేకపోతే మానవ మనుగడే లేదు







**– షేఖ్ అబ్దుల్ బాసిత్**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– మానవ మనుగడకు మూలాధారం, సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీలను, సమస్థానంతో గౌరవించాలని, మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ముందస్తుగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,.ఒక స్త్రీ తల్లిగా జన్మను. ఇస్తుందని,తన సుఖసంతోషాలు త్యాగం చేసి కుటుంబ బాగోగులు చూస్తుందన్నారు.చెల్లిగా ప్రేమను పంచి, భార్యగా ఇంటి బాగోగులు చూస్తూ, కూతురిగా ఆనందాలు పంచే స్త్రీలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు.అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణింగలనని నేడు స్త్రీలు నిరుపినిస్తున్నారని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి లో స్త్రీలకు అత్యుత్తమ స్థానం ప్రస్ష?తావించబడింది అని అన్నారు.”తల్లి పాదాల చెంత స్వర్గం ఉంది.” “ఎవరైతే మీ భార్య పట్ల మంచితనం తో వ్యవహరిస్తారో వారే మీలో ఉత్తములు.” “ఇద్దరు లేక ముగ్గురు కూతుళ్లను లేదా సోదరీమణులను పెంచి పోషించి వారి కాళ్ళ మీద వారు నిలబడేలా కృషి చేస్తారో వారికి స్వర్గం గ్యారంటీ” అని అన్నారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం.నేటి ఆధునిక యుగంలో కూడా ఇంకా స్త్రీలు వివక్షకు గురవుతున్నారు. అంటే ఇది చాలా దురదృష్టకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలి అని అన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు తెలుగు, హిందీ, ఆంగ్లం లో మహిళల ఔన్నత్యాన్ని చాటి చెపుతూ చేసిన ప్రసంగాలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, లక్ష్మీ ప్రసన్న, సరస్వతి, నుసరత్, జేఫీషా, విజయలక్ష్మి, శిరీషా, నీల, సల్మా, నాజీయ సుల్తానా, సుహాన, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# వికె కోల్ మైన్స్ చెందిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**– సిఎండికి వినతి పత్రం అందజేసిన వికెసిఎం యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్ మైన్ సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వికెసిఎం యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు కోరారు. ఈమేరకు శనివారం కొత్తగూడెం ఏరియాకు వచ్చిన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతికి వినతిపత్రం అందించారు. అయితే సింగరేణి యాజమాన్యం వారు మల్టీ డిపార్ట్మెంటల్ మీటింగ్ లు పెట్టి ఉద్యోగులు ఎక్సెస్ ఉన్నారని చెప్పడం జరుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఇటువంటి సమయంలో బొగ్గు తీయడం ప్రవేట్ వారికి అప్పజెప్పకుండా సింగరేణి ఎంప్లాయిస్ తోటే బొగ్గు తీపించగలరని కోరారు.వీకే కోల్ మైన్ లోని బొగ్గును మొత్తం సింగరేణి ఉద్యోగులతోనే తీయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వికె కోల్ మైన్ లోని కోల్ ను ప్రవేట్ వారికీ అప్పచెప్పకూడదని పేర్కొన్నారు.జీకే ఓసి బంద్ అయిన సందర్భంగా డిప్యూటేషన్ పైన ఇతర ప్రాంతాలకు వెళ్లిన వివిధ డెసిగ్నేషన్ల వారి అందరిని మళ్లీ వికె సీఎం కోల్ మైన్ కు తీసుకురావాలని అ వినీతిపత్రంలో కోరారు. వీకే కోల్ మైన్‌లో సింగరేణి కంపెనీ మిషనరీ తో నడిపించాలన్నారు. పీవీకే5 మైన్ త్వరలోనే బంద్ అవుతుందని అక్కడ కూడా 900మంది ఉద్యోగులు ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రధాన కార్యదర్శి తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కాపు కృష్ణ, ఏఐటియూసి ఫిట్ సెక్రటరీ ఎం ఆర్ కే ప్రసాద్, ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీ గోపు కుమారస్వామి, ఐఎఫ్టియు ఫిట్ సెక్రటరీ, విప్లవ రెడ్డి, కాగితపు విజయ్ కుమార్, హిరలాల్ యూనియన్ల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# జానకిరెడ్డి కుమారుని మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల దంపతులు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–కొత్తగూడెం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి కుమారుడు జాలె శ్రీనివాసరెడ్డి అనారోగ్యంతో మరణించారు. శనివారం పాల్వంచ కే.ఎస్.పి రోడ్ లోని ఆయన స్వగృహంలో శ్రీనివాసరెడ్డి భౌతికకాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు ఆయన సతీమణి 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవిలు ఘనంగా నివాళులర్పించారు. జానకి రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం, సానుభూతి తెలిపారు.నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, జలీల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, జమ్ముల సీతారామిరెడ్డి, సాధం రామకృష్ణ, మహిపతి రామలింగం, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఎస్వీఆర్కే ఆచార్యులు, జాలె కరుణాకర్ రెడ్డి, ఉండేటి శాంతివర్ధన్, చింతా నాగరాజు, తుమ్మల శివారెడ్డి, పిట్టల రామారావు, గంధం నరసింహారావు, అజ్మీరా జగదీష్, భట్టు లచ్చిరాం తదితరులు ఉన్నారు.



# వీకే కోల్ మైన్స్ లో బొగ్గు రవాణాను ప్రారంభించిన సింఎండి

-వ్యూ పాయింట్ నుండి మైండ్ భౌగోళిక పరిస్థితుల పరిశీలన
- ఉత్పత్తి,ఉత్పాదకత భద్రతా చర్యలు పై ఆరా...
- సింగరేణి సిఎండి బాధ్యతలు చేపట్టాక తొలిసారి పర్యటన





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి కొత్తగూడెం ఏరియాలో అన్ని అనుమతులతో ఉత్పత్తి ప్రారంభించిన వీకే కోల్ మైన్స్ కు చెందిన ఉత్పత్తి రవాణాను సమస్త చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి ప్రారంభించారు. శనివారం కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన ఆయన వీకే కోల్ మైన్స్ ప్రాంతాన్ని వ్యూ పాయింట్ నుంచి ఆ బొగ్గు గని భౌగోళిక పరిస్థితులను పరిశీలించారు. సిఎండి బుద్ధ ప్రకాష్ జ్యోతి తొలిసారిగా కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెం రాజు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా కొత్తగూడెం ఏరియాలో ఆయన పర్యటించారు. ముందుగా ఆయన నూతనంగా అనుమతులు వచ్చిన వీకే కోల్ మైన్స్ ను సందర్శించారు. వీకే కోల్ మైన్స్ లో మొదటిసారిగా ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా చేసే లారీకి పచ్చ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. అనంతరం వికే సిఎం వ్యూ పాయింట్ నుండి వీకే కోల్ మైన్స్ యొక్క భౌగోళిక స్థితిని, వికే సిఎం ఉత్పత్తి ఉత్పాదకత పనితీరు, భద్రతా చర్యలు, ఉత్పత్తి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గనుల ప్రాంతాలను పరిశీలిస్తూ కార్మికుల పనితీరును, భద్రతా ప్రమాణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గనులలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. కార్మికులు సురక్షితంగా పని చేయడానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనుల ఉత్పత్తి లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై చర్చించారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి అధికారులు, కార్మికులు సమన్వయంతో పని చేయాలని కార్మిక సంఘ నాయకులు కూడా సహకరించాలని చైర్మన్ పేర్కొన్నారు. ఉత్పత్తి పెంపు, ఖర్చుల తగ్గింపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్మిక సంక్షేమం, సంస్థకు అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, కార్మికుల ఆరోగ్యం, విద్య, నివాస సదుపాయాల మెరుగుదలకు సింగరేణి యాజమాన్యం కట్టుబడి ఉందని తెలిపారు. సింగరేణి ప్రాంత అభివృద్ధికి సంస్థ పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వెల్లడించారు. అనంతరం వారు పద్మావతి భూగర్భ గనిని సందర్శించి గని యందు బొగ్గు ఉత్పత్తికి వినియోగించే కంటిన్యూస్ మైనర్, ఎల్.హెచ్.డి యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తదుపరి అండర్ గ్రౌండ్ మైన్ లోనికి దిగి మ్యాన్ రైడింగ్ సిస్టం, అండర్ గ్రౌండ్ లోని పంపింగ్ స్టేషన్, సబ్ స్టేషన్ కంటిన్యూస్ మైనర్ పని స్థలాలలో సంబంధిత అధికారులతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్య నారాయణ , కొప్పుల వెంకటేశ్వర్లు, ఎం. తిరుమలరావు రావు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు , జిఎం ఎన్విరాన్మెంట్ బి సైదులు, ఏఐటియూసి సెంట్రల్ సెక్రెటరీ వి.వెంకట్, కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, అలాగే కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణరాజు, వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి. నరసింహారావు, ఏజెంట్ పద్మావతి గని రామ్ భరోస్ మహతో, వికేసిఎం మేనేజర్ రామచంద్ర మురళి, పద్మావతి ఖని మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్ అలాగే కొత్తగూడెం ఏరియాలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వికె కోల్ మైన్ బొగ్గు ఉత్పత్తిని సింగరేణి కార్మికులతోనే తీయాలి

- డిప్యూటేషన్ పై పంపిన కార్మిక వర్గాన్ని వీకే కోల్ మైన్స్ లో నియమించాలి
- జనరల్ అసిస్టెంట్ సర్ఫేస్ ఖాళీలను అండర్ గ్రౌండ్ కార్మికులతో భర్తీ చేయాలి
- సీఎండీకి వినతి పత్రం అందించిన ఐఎన్టియుసి నేత యండి రజాక్





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి కొత్తగూడెం ఏరియా లో ప్రారంభమైన వీకే కోల్ మైన్ బొగ్గు ఉత్పత్తిని సింగరేణి కార్మికులతోనే తీయించాలని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు యండి రజాక్ డిమాండ్ చేశారు. శనివారం తొలిసారిగా కొత్తగా మీడియాకు వచ్చిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి కి ఆయన వినతిపత్రం అందించారు. గౌతమ్ తోని ఓపెన్ కాస్ట్ మూసివేసిన అనంతరం సత్తుపల్లి తొ పాటు ఇతర ఏరియాలకు డిప్యూటేషన్ పై పంపిన కార్మికులను వెంటనే వీకే కోల్డ్ మైండ్స్ లో నియమించాలని కోరారు. జెండర్ అసిస్టెంట్ సర్ఫేస్ కాలనీలను అండర్ గ్రౌండ్ కార్మికులతో భర్తీ చేయాలని సిఎండీకి ఇచ్చిన వినతిపత్రంలా పేర్కొన్నారు. కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమం లో గోపు కుమార స్వామి, విప్లవ రెడ్డి ,పోశం శ్రీనివాస్, భేముడు ,జల్లి కిరణ్, చిలక రాజయ్య, సంగరావు,ఎం బాలు, జి. నవీన్, వి.రాహుల్, నగమోహన్ ,రవి నాయక్, గొగిల శ్రీనివాస్ , రాజేంద్ర ప్రసాద్ , దుర్గ సింగ్ ,లక్ష్మణ సింగ్, రాఫీక్ , రాజేష్ , బొక్క శ్రీనివాస్ , మోహినుద్దిన్ ,సాగర్, ఈశ్వర్ , సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# యువ కార్మికులు సిఐటియులో చేరడం అభినందనీయం.

-మంద నరసింహారావు, కె బ్రహ్మాచారి.
- సీఐటీయూ లో చేరిన హైట్ శివ,మరో 35 మంది యువ కార్మికులు

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) - నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూ, ఉద్యమాలు కొనసాగిస్తున్న సిఐటియు పోరాటాలకు ఆకర్షితులై సిఐటియు సంఘంలో యువ కార్మికులు చేరడం అభినందనీయమని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మందా నరసింహ రావు, జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి అన్నారు. స్థానిక రుద్రంపూర్ కేంద్రంగా ఓసి, తదితర ప్రాంతాల్లో కాంట్రాక్టు కార్మికుల పనిచేస్తున్న 35 మంది యువ కార్మికులు, యువకులు సిఐటియు సంఘంలో చేరిన సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో మంద నరసింహారావు కే బ్రహ్మాచారి మాట్లాడారు. నిరంతరం కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తు, నీతికి నిజాయితీకి నిలువుటద్దంగా ఉన్నటువంటి సిఐటియు సంఘం అని అన్నారు . సింగరేణి యాజమాన్యం పరిధిలో ఏర్పాటు చేస్తున్న ఓసి లాంటి పరిశ్రమలలో స్థానిక యువకులకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సౌదా కంపెనీలో స్థానికులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రగల్భాలు పలికిన యాజమాన్యం అరకొర ఉద్యోగాలు ఇచ్చి, చేయి దులుపుకొని ఇతర ప్రాంతాల నుండి ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను చేర్చుకొని స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని వారు అన్నారు. వెంటనే ఈ విషయంలో సింగరేణి యాజమాన్యం, సిఎన్ఎండి జోక్యం కల్పించుకొని స్థానిక యువతకు ఓసి ప్రభావిత ప్రాంతాల యువకులకు ప్రాధాన్యత కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగులతో ఉద్యోగ అవకాశాల కోసం దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే సిఐటియు కార్మికుల హక్కుల కోసం వారి జీతాల కోసం వారి కుటుంబాల శ్రేయస్సు కోసం అహర్నిశలు పోరాటం చేసి కార్మిక వర్గానికి అండగా నిలుస్తుందని, పోరాటాల్లో పెద్దన్న పాత్ర పోషిస్తూ కార్మిక వర్గాన్ని సన్మార్గంలో నడుపుతుందని విషయాన్ని నేటి యువ కార్మికులు తెలుసుకొని మరింత చైతన్యంతో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివ వారి మిత్ర బృందం 35 మంది యువ కార్మికులకు సిఐటియు కండువాలు కప్పి సిఐటియు అగ్ర నాయకత్వం అందరూ కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కొత్తగూడెం పట్టణ కన్వీనర్ భూక్య రమేష్, సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వై వెంకటేశ్వరరావు, సురమైలయ కె రమేష్ బాబు, గోసు సుబ్బారావు, సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు అల్లి నాగయ్య, పప్పుల ప్రమోద్, కట్ట ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్జి**
**-జిల్లా కలెక్టరేట్లో ఘనంగా మహిళ అంతర్జాతీయ దినోత్సవం**
**-ప్రతిభ కనబరిచిన మహిళలకు ఘన సత్కారం**













కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, తమలోని ప్రతిభను వెలికితీసి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని మీటింగ్ హాల్లో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మహిళా సాధికారత అనేది కేవలం ఒక నినాదం కాదని, అది సామాజిక అవసరమని పేర్కొన్నారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా విద్యా, వైద్య, రాజకీయ, సాంకేతిక రంగాల్లో రాణిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుంటూ ఆర్థిక స్వాలంబన సాధించాలని ఆకాంక్షించారు.నేటి ఆధునిక కాలంలో మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతూ ఆకాశమే హద్దుగా రాణిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మహిళలు స్వయం ఉపాధి, విద్య, వైద్యం మరియు రాజకీయ రంగాల్లో చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరియు సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల రక్షణ, శిశు సంక్షేమం మరియు అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో మహిళా సాధికారత కోసం మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఉన్న మహిళా కార్పొరేటర్లను, నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులను, వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలను మెమెంటో, శాలువా, సర్టిఫికెట్లతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొట్టడం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు శ్రీలత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, జిల్లాస్థాయి మహిళా అధికారులు, జిల్లాలోని అంగనవాడి సిడిపివోలు , సూపర్వైజర్లు, టీచర్లు,డిసిపియు, సిడబ్ల్యుసి, సిహెచ్ఎల్, మిషన్ శక్తి, డిఎచ్చు, పోషణ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహిళా దినోత్సవ వేడుకలు



**- మహిళలను సన్మానించిన సర్పంచ్ రమేష్**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతారం గ్రామపంచాయతీ సర్పంచ్ కొరసా రమేష్ పలువురు మహిళా ఉపాధ్యాయులను,అనంతారం పంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు,మహిళా వార్డు మెంబర్లను శనివారం సన్మానించారు.ఏప్రిల్ 8 ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను గౌరవించాలనె సదుద్దేశంతో మహిళ ఉద్యోగులకు ప్రజాప్రతినిధులకు సన్మానం చేయడం జరిగిందని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజి,శంకర్,మహిళా ఉపాధ్యాయులు,పంచాయతీ సెక్రటరీ శైలజ,జిపిఓ నాగమణి,డిఆర్ఓ నాసర్ బి,ఏఎన్ఎం సావిత్రి,టి ఏ జోధాబాయి,ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి,వార్డు మెంబర్ లు సరస్వతి,అమలా,వివో అధ్యక్షురాలు శిరీష,ఆశా కార్యకర్త ఝాన్సీ తదితరులను సర్పంచ్ రమేష్ సన్మానించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానించిన సర్పంచ్ స్వాతి



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-రామచంద్రపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, వివోల మరియు మహిళా ప్రతినిధులను సర్పంచ్ భూ రెడ్డి స్వాతి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వాతి మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. వంటింటికే పరిమితం కాకుండా విద్య, ఉద్యోగం, సామాజిక సేవ వంటి రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను నిరూపించుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. అనంతరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థి, విద్యార్థినులకు ప్రోత్సాహకంగా పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతే సమాజ ప్రగతికి బలమైన పునాది

**-అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు**
**- కాపు సీతాలక్ష్మి, కాపు కృష్ణ**



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని మహిళలకు కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలకమైన స్థానం సంపాదించుకున్నారని, కుటుంబ వ్యవస్థను బలపరచడంలోనే కాకుండా దేశ అభివృద్ధి పథంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తూ తమ ప్రతిభను నిరూపించుకుంటుండటం గర్వకారణమని అన్నారు. నేటి సమాజంలో మహిళలు విద్య, వైద్యం, రాజకీయాలు, పరిపాలన, క్రీడలు, వ్యాపార రంగాల్లో విశేష విజయాలు సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. కష్టాలను అధిగమిస్తూ మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు మాటలకు పరిమితం కాకుండా మరింత ఫలప్రదంగా అమలవ్వాలని, అవి మహిళల ఆర్థిక, సామాజిక స్థితిని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.మహిళలకు సమాన హక్కులు, గౌరవం, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, వివక్ష పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు సాగి విద్య, ఉద్యోగం, వ్యాపారం వంటి రంగాల్లో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని, తమ లక్ష్యాలను సాధిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.మహిళల సంక్షేమం, సాధికారతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిస్తూ జిల్లాలోని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల అభివృద్ధి, గౌరవం, సమానత్వం సాధించడానికి సమాజం మొత్తం కలిసికట్టుగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.